జై శ్రీరాం అంటూనే జనాల్ని దోస్తున్నారు!

- దేశభక్తులమంటూనే చైనాకు కాంట్రాక్టులు..!
- మాల్యా, ఆదానీలపై ఉన్న ప్రేమ సామాన్యులపై లేదు
- ఉచిత పథకాలపై అక్కసు వెల్లగక్కుతున్న కేంద్ర సర్కార్
- కాళేశ్వరంపై మాట్లాడే అర్హత కాంగ్రెస్, బీజేపీలకు లేదు
- 70 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ చేసింది శూన్యం
- మాజీ మంత్రి, జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ సి.లక్ష్మారెడ్డి

పాఠశాల ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా.సి.లక్ష్మారెడ్డి

జడ్చర్ల,ఆగస్టు5, ప్రభాతవార్త: జై శ్రీరాం అంటూనే మోయ లేనంతగా నిత్యవసరాల ధరలను పెంచి జనాల్ని దోస్తున్నారనీ మాజీ మంత్రి, జడ్చర్ల ఎమ్మల్యే డాక్టర్ సి.లక్ష్మారెడ్డి కేంద్ర సర్కార్ తీరుపై, ప్రధాని మోడీ విదానాలపై మండిపడ్డారు. మహ బూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండల పరిదిలోని చిన్నపల్లి, పెద్దపల్లి గ్రామాల్లో విర్కో ఫౌండేషన్ వారి దాదాపు రూ.2కోట్ల విలువైన ఆర్థిక సహకారంతో చేపట్టిన పాఠశాల,అంగన్‌వాడీ, గ్రామ పంచా యతీ భవనాలు, మినరల్ వాటర్ ప్లాంటు, సీసీ రోడ్లు తదితర అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకు స్థాపనలకు ఆయన ముఖ్య అతిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పాలనలో దేశ అభివృద్ధి తిరోగ మనం పాల య్యిందని అన్నారు. దేశంలోని వనరులను సరిగ్గా వాడుకోగలిగితే ప్రపంచంలోనే దేశం మొదటి స్థానంలో ఉండేదని అన్నారు. బీజేపీ పాలనలో దేశంతో పాటు అన్ని రాష్ట్రాలు వెనకబడుతు న్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా దేశంలోని ప్రజలందరికి మత్తు మందు ఎక్కిస్తున్నారని ధ్వజమె త్తారు. దేశభక్తులమని చెప్పుకుంటూ భారతదేశ జాతీయ జెండాల కాంట్రాక్టును చైనాకు అప్పగించటం సిగ్గు చేటని అన్నారు. తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడి అన్ని కాంట్రాక్టులను దేశానికి చెందిన ప్రభుత్వ రంగ సంస్థ బీహెచ్ఇఎల్‌కు అప్పగిస్తుండగా బీజేపీ సర్కార్ మాత్రం రైలు చక్రాల ఆర్డర్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల ఆర్డర్లను కమీషన్ల కోసం విదేశీ సంస్థలకు అప్పగించిం దని ఆరోపించారు.చివరికి జాతీయ జెండాల ప్రింటింగ్ కాంట్రా క్టును సైతం చైనాకు అప్పగించిందని ఎద్దేవా చేశారు. మేకిన్ ఇండియా గురించి మాట్లాడే అర్హత వీల్లకు ఎక్కడిదని ప్రశ్నిం చారు. మేకిన్ ఇండియా అంటే దేశంలోని యువతకు అవకాశాలు కల్పించడమని, ఇక్కడి అవకాశాలను మాల్యా, ఆదాని వంటి దోపిడి దారులకు దోచిపెట్టడం కాదని అన్నారు. దొంగలకు రుణా లను మాఫీ చేస్తున్న కేంద్రం సామాన్య, నిరుపేదలకు అందిస్తున్న ఉచిత పథకాలను ఇకపై ఉండనివ్వబోమని మాట్లాడటం శోచనీ యమన్నారు. కాళేశ్వరంపై మాట్లాడే అర్హత కాంగ్రెస్, బీజేపీలకు లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు 40 వేల కోట్లతో 44 టీఎంసీల ప్రాజెక్టుకు ప్రతిపాధించారనీ, తెలంగాణ ప్రభుత్వం మాత్రం కేవలం 90 వేల కోట్లతో 14 వందల టీఎంసీల కెపాసిటీ ఉన్న ప్రాజెక్టులను సిద్ధం చేసి వేల ఎకరాలకు నీళ్లను ఇస్తుందని అన్నారు. 2022 వరకు నిరుపేదలకు ఇండ్లు, ఇంటింటికి నీళ్లు , నల్లధనం వెనిక్కితెచ్చి ప్రతి అకౌంటులో రూ.15లక్షలు వేస్తానన్న మోడీ ఇప్పటి వరకు ఒక్క హామీకూడా నిలుపుకోలేదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి నేపథ్యంలో ప్రతి పక్షాలకు ఎలాంటి పనిలేకుండా పోయిందని అన్నారు. బీజేపీకీ అధికారధాహం తప్ప మరింకేమి లేదని అన్నారు. అధికారంలో ఉన్న పక్క రాష్ట్రంలో ఏం చేశారో చెప్పాలని సవాల్ విసిరారు. 4 ఏళ్లలో ఆదాని ఎలా కోటీశ్వరుడు అయ్యాడో మోడీ సమా ధానం చెప్పాలని సవాల్ విసిరారు. సోనియాను విమర్శించిన నాయకులే ఈ రోజు ఆమెను ఆకాశానికి ఎత్తడం విడ్డూరంగా ఉందని అన్నారు.ఎవరెన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు నమ్మరనీ ఆయన అన్నారు. పెండింగులో ఉన్న వితంతు, వృద్ధప్య, వికలాంగ, పించన్లతో పాటు 57 సంవత్సరాలు నిండిన వారికి సైతం పించన్లు మంజూరు అయ్యాయని, త్వరలోనే అన్ని గ్రామా ల్లో పంపిణీ మొదలు పెడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య,మార్కెట్ చైర్మన్ శ్యాం సుందర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పాలెం సుదర్శన్ గౌడ్, సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్, మూడా డైరెక్టర్లు ఇంతియాజ్, పార్టీ మండల అధ్యక్షుడు రఘు పతిరెడ్డి, గ్రామ సర్పంచులు దాడి గీత, ద్యావరి చెన్నమ్మ, డిప్యూటి సర్పంచులు తిరుపతిరెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, రైతుసమన్వయ సమితి మండల అధ్యక్షుడు కొంగలి జంగయ్య, ఇతర గ్రామాల సర్పంచులు శ్రీనివాసులు, నర్సింహులు, యూత్ నాయకులు వీరేష్, విర్కో కంపెనీ ప్రతి నిధులు ద్వారకనాథ్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలి

- గద్వాల జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య

గద్వాల క్రైం, ఆగస్టు 5, ప్రభాతవార్త: గట్టు మండలం గోనుపాడు గ్రామంలోని కస్తూర్బాగాంధీ గురుకుల పాఠ శాల, కళాశాలను గద్వాల జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. పాఠశాల, కళాశాల పరిసరాలను ఎప్పట కప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందిం చాలని సూచించారు. పాఠశాల ఆవరణలోని ముళ్ల కంపలను తమ సొంత ఖర్చులతో తొలగిస్తామన్నారు. పాఠశాల విద్యార్థులతో భోజన నాణ్యతపై ఆరా తీశారు. ఈ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు ఎంతో ఉన్నత స్థాయి లో ఉన్నారని, మీరు శ్రద్ధగా చదివి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని విద్యార్థులకు సూచించారు. జడ్పీ చైర్‌పర్సన్ వెంట టిఆర్ఎస్‌వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

కాంగ్రెస్ రైతు రచ్చబండలో రసాభాస

- గురువారం రాత్రి కాంగ్రెస్, టిఆర్ఎస్ నాయకుల మధ్య ఘర్షణ
- ఒకరినొకరు ఆరోపించుకుంటూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

లింగాల,ఆగస్టు 5 ప్రభాతవార్త: మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వరంగల్ రైతు డిక్ల రేషన్‌పై గ్రామాలలో అవగాహన కల్పించడానికి కాంగ్రెస్ పార్టీ ఐదు రోజులపాటు చేపట్టిన రైతు రచ్చబండ నాలుగోరోజు గురువారం రాత్రి జీలుగుపల్లి గ్రామంలో కాంగ్రెస్, టిఆర్ఎస్ నాయకుల మధ్య వాదోపవాదాలతో ఘర్షణ పరిస్థితి నెలకొనడంతో రసాభాసగా మారింది. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ రాష్ట్ర ప్రభుత్వంతో పాటు అచ్చం పేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజును విమర్శిస్తూ ప్రసంగిస్తుండగా టిఆర్ఎస్ నాయకులు అభ్యంతరం చెప్పడంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇరు వర్గీయులు పరస్పరం దూషించుకుంటూ నెట్టుకోవడంతో కొద్దిసేపు తోపులాట జరిగింది. రైతు రచ్చబండ వద్ద ఘర్షణ వాతావరణం నెలకొనడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కాంగ్రెస్, టిఆర్ఎస్ నాయకుల మధ్య ఏం జరుగుతుందోనని ప్రజలు అయోమయానికి గురయ్యారు. కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీల నాయకులు పరస్పరం ఆరోపించుకుంటూ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. ఇరు వర్గీయులు ఫిర్యాదు చేయడంతో విచారణ జరుపుతున్నట్లు ఎస్సై రవి తెలిపారు.

ఉద్యాన పంటలపై రైతులు మక్కువ చూపాలి

వనపర్తి టౌన్,ఆగస్టు 5 ప్రభాతవార్త: రైతులు ఉద్యాన పంటలపై మక్కువ చూపాలని జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు జగద్వీరశ్వర్ రెడ్డి తెలిపారు . శుక్రవారం మహారాష్ట్ర బారమతికి వనపర్తి రైతులు తరలి వెళ్లగా జెండా ఊపి ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార చక్కెర కార్మాగారాలు, రైతు సహకార సంఘాల పరిశీలినే చేయాలని, మహారాష్ట్ర బారామతిలో విజయవంతంగానడుస్తున్న రైతు సహకార సంఘాలు పరిశీలించాలని తెలిపారు.ఒక్కో సహకారం సంఘంలో 10వేల నుండి 25వేల మంది రైతులు ఉన్నారని తెలిపారు.పంటల సాగు నుండి పంట దిగుబడి, మార్కెటింగ్, పరిశ్రమల నిర్వహణ వరకు రైతు సహకార సంఘాల కనుసన్నల్లోనే జరుగుతుందని అన్నారు . రైతు సహకార సంఘాల పై తెలంగాణ రైతాంగానికి అవగాహన కోసమే యాత్ర నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు . మహారాష్ట్రలోనే బారామతిలో 70మంది వనపర్తి జిల్లా ఉద్యాన రైతుల యాత్ర విజయ వంతంగా కొనసాగాలని ఆయన ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు .

మొహర్రం పండుగ ఏర్పాట్లకు ఆర్థిక సహాయం

కల్వకుర్తి, ఆగస్టు 5, ప్రభాతవార్త: కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో నిర్వహిస్తున్న మొహర్రం పండుగ ఏర్పాట్లకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సమ కూర్చిన రూ.5వేలను ఫౌండేషన్ సభ్యులు రమేష్‌నాయక్ పీర్ల మసీద్ కమిటీ నిర్వాహకులకు అందించారు. ఈ సందర్భంగా మసీద్ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ ఐక్యత ఫౌండేషన్ ద్వారా ఇలాంటి అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలన్నారు.మొహర్రం పండుగ ఏర్పాట్లకు ఆర్థిక సహాయం అందించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘ వేందర్‌రెడ్డికి పీర్ల మసీద్ కమిటీ నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నిజామొద్దిన్, వార్డు సభ్యులు భారతి సుధాకర్‌రెడ్డి, మసీద్ కమిటీ అధ్యక్షులు ఖాజామైనొద్దిన్, నిర్వాహకులు ఖాదర్, లాల్‌మొహమ్మద్, పాషా, షబ్బీర్, షరీఫ్, జమాలొద్దిన్, ఆవ గణేష్, యాదయ్య, తాండ్ర శ్రీను గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ఏఐఎస్ఎఫ్ జిల్లా 17వ మహాసభలను విజయవంతం చేయండి

మహబూబ్‌నగర్ రూరల్,ఆగస్టు 5 ప్రభాతవార్త : ఈనెల ఆగస్టు 11వ తేదీన ఏఐఎస్ఎఫ్ జిల్లా 17వ మహాసభలు జిల్లా కేంద్రంలో జరుగుతాయని, ఈ మహాసభలను విజయవంతం చేయా లని జిల్లా కార్యదర్శి పిలుపునిచ్చారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ జిల్లా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా రాజు మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం 1936 ఆగస్టు 12న ఏర్పడి భారతదేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా, భారతదేశ స్వాతంత్రం కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన ఘనత ఈ ఒక్క సంఘానికి దక్కిందని, అనేకమైన విద్యారంగ సమస్యల కోసం నిరంతరం విద్యార్థుల పక్షాన ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశలో ఈ సంఘం పోరాడుతుందని అన్నారు. నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యతిరేక విధానాలు అవలం బిస్తూ విద్యా రంగంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించడం లేదని అన్నారు. మహ బూబ్‌నగర్ జిల్లాలో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటి నిరంత రం పోరాడుతుందని ఈ తరుణంలో జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు ఆగస్టు 11 తేదీన ఏఐఎస్ఎఫ్ మహాబూబ్‌నగర్ జిల్లాలో 17 మహాసభలు జిల్లా కేంద్రంలో నిర్వహి స్తున్నామని, ఈ సభలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, ఉద్యమాల కోసం భవిష్యత్తు కార్యాచణ రూపొందిస్తామని తెలిపారు. ఆగస్టు 11న జరిగే ఈ మహాసభలను విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, టౌన్ సెక్రెటరీ సునిల్, శివ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

రైతన్నల అభివృద్ధే సింగిల్‌విండో లక్ష్యం

వెల్దండ, ఆగస్టు 5, ప్రభాతవార్త: రైతన్నల సంక్షేమం, అభివృద్ధే సింగిల్‌విండో లక్ష్యమని చైర్మన్ జూపల్లి భాస్కర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని సింగిల్‌విండో బ్యాంక్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భాస్కర్‌రావు మాట్లాడుతూ సింగిల్‌విండో ద్వారా 53 మంది లబ్ధిదారులకు రూ.2,35 కోట్ల దీర్ఘకాలిక రుణాలను పంపిణీ చేస్తున్నట్లు, నూతనంగా ధరఖాస్తు చేసున్న రైతులకు రుణాలు అందిస్తున్నామన్నారు. 64 మందికి రూ.6కోట్ల దీర్ఘకాలిక రుణాలు పెండింగ్‌లో ఉన్నాయని, ఆగస్టు చివరి నాటికి పూర్తి చేస్తామ న్నారు. జిల్లాల్లో 23 సొసైటీలకు గాను 13 సొసైటీలకు గోదామ్‌ల ఏర్పాటుకు అనుమతులు లభించాయని, అందులో వెల్దండ సింగిల్‌విండోకు అనుమతులు వచ్చాయని, మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో 2 ఎకరాల్లో గోదామ్‌ను ఏర్పాటు చేస్తున్నామని, అడ్వాన్స్ పొజిషన్ ఆగస్టు చివరి నాటికి పూర్తవుతుంది. డీసీసీబీ ద్వారా రూ.2కోట్ల వరకు రుణాలు పావుల వడ్డీ అందుతాయని, నాబార్డ్ సబ్సిడీ 33 శాతం లభ్దిస్తుందన్నారు. పూర్తి హంగులతో గోదామ్‌ను ఏర్పాటు చేసి రైతులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ ఐటి కమిషనర్

ఉండవెల్లి, ఆగస్టు 5, ప్రభాతవార్త: ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయాన్ని ఆంధ్రప్రదేశ్ ఐటి కమిషనర్ చెన్నారెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ఈఓ పురంధర్‌కుమార్, చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ధర్మకర్త హరిబాబు, ముఖ్య అర్చకులు ఆనంద్‌శర్మలు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఉత్పాదక రంగాల్లో మహిళలు రాణించాలి

- నాగర్‌కర్నూల్ అదనపు కలెక్టర్ మనుచౌదరి

నాగర్‌కర్నూల్ రూరల్,ఆగస్టు 5 ప్రభాతవార్త: డ్వాక్రా సంఘాల ద్వారా, ఆయా సంఘాల మహిళలకు, ప్రజ లకు బ్యాంకింగ్ సేవలను విస్తరిస్తూ అందించే కార్యక్రమంలో భాగంగా శిక్షణ పూర్తి చేసుకున్న బ్యాంకింగ్ సఖి లకు డివైస్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి, వాటిని సంబంధిత సఖి బ్యాంకింగ్ మహిళలకు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మనుచౌదరి అందించారు. ఈ సందర్భంగా 17 మంది గ్రామీణ బ్యాంకింగ్ సఖీలకి శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు, డివైస్‌లను ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ ఉత్పాదక రంగాల్లో మహిళలు రాణించాలన్నారు. గ్రామీణ స్వయం సహాయక సంఘాల ఆర్థిక ప్రగతికి జిల్లాలో అనేక కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయన్నారు. మహిళల ఆదాయ మార్గాలను పెంచాలంటే, వారి నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. ప్రతి మహిళ, పౌరుడు ఇవాళ ఏదో ఒక బ్యాంకుతో అనుసంధానం కలిగి ఉన్నారు కానీ, బ్యాంకుల సేవలు అంతగా విస్తరించిలేవు. అందుకు వాటిని విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలోనే జిల్లా నలుమూలల విస్తరించి ఉన్న మహిళా సంఘాల బ్యాంకింగ్ సేవలకు, ప్రజల సేవల కోసమే, మహిళా స్వయం సంఘాలకు శిక్షణ ఇచ్చి బ్యాంకు సఖీలను ఏర్పాటు ప్రభుత్వం చేస్తుం దన్నారు. మహిళా సంఘాల సభ్యులతో మారుమూల ప్రాంతాలకు బ్యాంకింగ్ సేవలను విస్తరిస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని ప్రజా సేవలను బ్యాంకు సఖీల ద్వారా అందించే వీలు కలుగుతుందన్నారు. మొబైల్ పరికరం ద్వారా ఆర్థిక లావాదేవీలు నిర్వహించిన బ్యాంక్ సఖికి సేవా రుసుము లభిస్తుందన్నారు. పేద, నిరు పేద నిరుద్యోగ మహిళలకు వారికి వారి కుటుంబానికి ఇదొక చక్కటి జీవనోపాధి లభిస్తుందన్నారు. దీనివలన ఈ నిరుద్యోగ మహిళలకు ఉద్యోగ ఉపాధితో పాటు వారు చేసిన లావాదేవీలపై 5 నుండి 8 శాతం సేవా రుసుము లభిస్తుందన్నారు. నెలకు మొదట్లో 5నుండి 10 వేలు సంపాదించడంతో పాటు 2,3 సంవత్సరాలలో 20 నుండి 25 వేలు సంపాదించుకునే వెసలుబాటు కలుగుతుందన్నారు. ఆర్థిక సేవలతో పాటు ఇతర సేవలు ప్రభుత్వ పథకాలలో నమోదు చేసుకోవడం, బిల్లులు, ప్రయాణ/ రవాణా టికెట్లు రిజర్వు చేసుకోవడం, ఆధార్ నమోదు, నవీకరించుట, ఆదాయపన్ను, శాశ్వత ఖాతాసంఖ్య (పాన్) కొరకు దరఖాస్తులు, కొత్త ఎల్‌పిజి కనెక్షన్ కోసం దరఖాస్తు, రీఫిల్లింగ్ కొరకు బుకింగ్, ఇతర సేవలను కూడా గ్రామస్థాయిలోనే గ్రామస్తులు వినియో గించుకోవచ్చన్నారు. భవిష్యత్తులో మహిళలపై ఆధారపడే పరిస్థితులను మీరు తేవాలని డిజిటల్ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. అప్డేట్ అయితేనే, మనం ప్రస్తుత పరిస్థితులకు సరిపోయే విధంగా సేవలందిం చాలన్నారు.సఖి బ్యాంకింగ్ ద్వారా రోజుకు పదివేల రూపాయల వరకు విత్‌డ్రా చేసే వీలుంటుందని రోజుకు 25వేల నుండి లక్ష రూపాయల వరకు జమ చేయడంతో పాటు చిన్నచిన్న రుణాలను సైతం ఇప్పించే వెసలు బాటు ఉంటుందన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డిఆర్‌డిఓ లక్ష్మినారాయణ, డిపిఎం అరుణాదేవి, డిఆర్‌డిఓ ఏఓ నటరాజ్,ఎపిజివిబి ఆర్ఎంఓబీన్స్‌రావు, ఉదయ్‌కుమార్, శివ, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, అధికారులు, మండలాల నుంచి వచ్చిన స్వయం సహాయక సంఘాల బ్యాంకింగ్ సఖీలు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు డివైస్‌లను అందజేస్తున్న అదనపు కలెక్టర్ మనుచౌదరి

కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఉంచుతాం

- టిపిసిసి కార్యదర్శి ఎస్. వినోద్‌కుమార్ - కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ధర్నా

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 5 ప్రభాతవార్త: గతంలో ఎన్న డూ లేని విధంగా ప్రస్తుతం నిత్యావసర ధరలు పెరిగి మధ్య తర గతి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టిపిసిసి కార్యదర్శి ఎస్. వినోద్‌కుమార్ విమర్శించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో జిల్లా కేంద్రంలో తెలంగాణ చౌరస్తాలో నిత్యావసర ధరలు, గ్యాస్, డీజిల్ ధరల పెంపుదలకు వ్యతిరేకంగా శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరే కంగా నినాదాలు చేశారు. వినోద్‌కుమార్ మాట్లాడుతూ 75 ఏళ్ల స్వాతంత్ర భారతంలో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడు రాలేదని ఆరోపించారు. ప్రజలు కూరగాయలు కూడా కొనలేని పరిస్థితి ఎదు ర్కొందని అన్నారు. రోజు రోజుకు గ్యాస్, డీజిల్ ధరలు పెంచడంతో సామాన్య ప్రజల జీవనానికి ఇబ్బందులు ఏర్పడ్డాయని అన్నారు. ఏఐసిసి పిలుపు మేరకు ఈనెల 19నుంచి చేపట్టాలని 75 కి.మీ. పాదయాత్రలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం ప్రజల ముందు ఉంచు తామని అన్నారు. ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధి కూడా భారత్ జోడో యాత్రతో బిజెపి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకె ళ్తారని అన్నారు. కాంగ్రెస్ చేపట్టే ఉద్యమంలో ప్రజలు మద్దతు పలికి భాగస్వామ్యంకావాలని కోరారు.డిసిసి ఉపాధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బెక్కరి అనిత మాట్లా డుతూ వెంటనే నిత్యావసరాల అదుపులోకి తీసుకురావాలని, ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో డిసిసి ఉపా ధ్యక్షులు చంద్రకుమార్‌గౌడ్, సంజీవ్ ముదిరాజ్, టిపిసిసి కార్య దర్శి నయిముద్దిన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అనిత, జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సిజె బెనహర్, జిల్లా మైనార్టీ అధ్య క్షులు జహీర్ అక్తర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధానకార్యదర్శి సిరాజ్ ఖాద్రి,నాయకులుమల్లు నరసిం హారెడ్డి,సాయిబాబా, కంచిమి లక్ష్మణ్, అవేజ్, వెంకటయ్య, అజ్మత్ అలీ,రాములు యాదవ్, సుభాష్,వెంకటలక్ష్మి,ఖాదర్ పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కరెంట్ కోతలకు నిరసనగా బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా

- రైతులకు ఉచితంగా 24 గంటల విద్యుత్ సరఫరా ఇవ్వాలి: జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఎ.రాజవర్ధన్‌రెడ్డి

గోపాల్‌పేట,ఆగస్టు5, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎద్దుల రాజవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు . శుక్రవారం స్థానిక మం డల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు అరవింద రెడ్డి ఆధ్వ ర్యంలో కరెంట్ కోతలకు నిరసనగా ధర్నా నిర్వహించారు . కార్య క్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం 24 గంటలు ఉచితంగా విద్యుత్ సరఫరా రైతులకు అందజేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటుందే తప్ప కేవలం నేడు 6గంటల విద్యుత్ సరఫరాకు కూడా అందివ్వడం లేదని ఆయన విమర్శించారు . రాష్ట్రంలో ఎక్కడా కూడా 24 గంటల విద్యుత్ అందివ్వడం లేదని 24 గంటలవిద్యుత్ ఇస్తున్న ప్రభుత్వం అని మాటలు చెప్తుందే కాని విద్యుత్ సరఫారా చేయ డం లేదని ఎద్దేవ చేశారు . ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో వరినాట్లు వేయడానికి బోరు బావిలపై ఆధారపడిన రైతులకు కష్టాలు తప్ప డం లేదని ఆయన అన్నారు . కరెంట్ లేక బోరు మోటార్లు సరిగా పని చేయడం లేదని ట్రాన్స్‌ఫార్మర్ లు ఖాలిపోతున్నాయని ఆయన విమర్శించారు . సకాలంలో రైతులకు ఎరువులు అందజేసి ఆదుకోవాలని రుణమాఫి చేయాలని, ఆసరా పింఛన్లు, అర్హులైన వారికి వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యంగారి ప్రభాకర్ రెడ్డి, సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు బి.కృష్ణ, జింకల కృష్ణయ్యలు మాట్లాడారు.కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్య దర్శులు మాధవ రెడ్డి, నారాయణ,రామన్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షు డు రామన్న వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధులు పెద్ది రాజు మణివర్ధన్ రాజు, రేవల్లి మండల అధ్యక్షుడు అజయ్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు నారాయణ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి కేశవులు, నాయకులు నాగరాజు, తిరుపతిరెడ్డి, వెంక టేష్, దామోదర్, కృష్ణ,వామన్ గౌడ్, ఓంప్రకాష్, రఘు, మండల మహిళా మోర్చా అధ్యక్షురరాలు అరుణ తదిరులు ఉన్నారు.

బీజేపీ నాయకులు ధర్నా చేస్తున్న దృశ్యం

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

మహబూబ్‌నగర్ టౌన్, ఆగస్టు5, ప్రభాతవార్త: ఇంటి పరిసరా లను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండగలమని మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహ్మలు అన్నారు.శుక్రవారం ఫ్రైడే డ్రై -డేలో భాగంగా పట్టణంలోని 21వ వార్డులో కౌన్సిలర్ నవకాంత్, మున్సిపల్ కమీషనర్ ప్రదీప్ కుమార్‌తో పర్యటించారు.నీటి తొట్లు,డ్రమ్ములు,నీరు ఉన్న మట్టి పాత్రలపై మూతలు ఉండేలా చూడాలని లేదంటే దోమలకు ఆవా సంగా మారి మలేరియా వంటి జబ్బుల బారిన పడే అవకాశం ఉంటుందన్నారు. కార్య క్రమం అనంతరం స్థానిక మున్సిపల్ కార్యాలయం లో ముడా చైర్మన్ వెంకన్

మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ డిగ్రీ కళాశాల అభివృద్ధికి విరాళాలు

విరాళాలు అందజేస్తున్న పలువురు ప్రముఖులు

గద్వాల ప్రతినిధి, ఆగస్టు 5 ప్రభాతవార్త: గద్వాల మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ డిగ్రీ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు, విద్యాభిమానులు, రాజకీయ నాయకులు, వ్యాపారులు ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి అవసరమైన ఆర్థిక వనరులను సమకూర్చే క్రమంలో పలువురు దాతలు తమవంతు సహాయ సహకారాలు అందించారు. ముఖ్యంగా ఏ అవసరం వచ్చినా ఉదారస్వభావంతో ఆదుకునే శ్రీరమ్య ఇండస్ట్రీస్ అధినేత బండ్ల రాజశేఖర్‌రెడ్డి రూ.2 లక్షల విరాళం అందజేశారు. న్యాయవాది జి.వెంకట్రాద్రి రూ.1,50,000లు డినేట్ చేయగా, సీడ్ ఆర్గనైజర్లు శేషంపల్లి ధర్మారెడ్డి, మేకల్ సోంపల్లి ప్రభాకర్‌రెడ్డి, మీర్జాపురం రామచంద్రారెడ్డి లక్ష చొప్పున కళాశాల అభివృద్ధికి డొనేట్ చేయగా, నాగేశ్వర్‌రెడ్డి బిజ్వారం సత్యారెడ్డి, విక్రమసింహారెడ్డి, తిమ్మా రెడ్డి, రమేష్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, నరసింహులు, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రసాద్ రూ. 50 వేల చొప్పున డొనేట్ చేశారు. అంతకు ముందు బిజెపి రాష్ట్ర నాయకుడు మిని కోశాధికారి సంఘాల అయ్యపురెడ్డి రూ 5 లక్షలు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ జి. వేణుగోపాల్ రూ. లక్ష 50 వేలు, విశ్వభారతి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ త్యాగరాజు లక్ష రూపాయలు కళాశాల అభివృద్ధికి ఇచ్చారు. విరాళాల సేకరణలో సోమనాద్రి భాస్కర్‌రెడ్డి, కోయిలదిన్నె వెంకటేశ్వర్‌రావు, బిఎస్ ఆనంద, సీడ్ ఆర్గనైజర్ బండ్ల రాజశేఖర్‌రెడ్డి, సంఘం నాయకుడు వెంకట్రాజారెడ్డి తదితరులు చురుకైన పాత్ర పోషిస్తున్నారు.

తల్లిపాల వారోత్సవాలు

తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

రాజాపూర్, ఆగస్టు 5 ప్రభాతవార్త: తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని సింగమ్మగూడ గ్రామ పంచాయతీ పరిధిలో గల రాయికుంట తండా, ఇస్లావత్ తండా, సింగమ్మగడ్డ తండా, అంగన్‌వాడి సెంటర్లు ఉమ్మడిగా గ్రామ పంచాయతీ పరిధిలో కార్యక్రమం నిర్వహించారు. తల్లి,బిడ్డ ఆరోగ్యం గురించి వివరించారు. పుట్టినప్పుడు బిడ్డకు ఖచ్చితంగా ముర్రుపాలు ఇవ్వాలని, గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలని పండ్లు, ఆకుకూరలు, పాలు, గుడ్లు, మాంసాహారం సమృద్ధిగా తీసుకోవాలని 7 నెలలు నిండిన తర్వాత బిడ్డకు బయటి ఆహారం, బాలామృతం లాంటివి తప్పక ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడి సూపర్‌వైజర్ అండాలు, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్‌గౌడ్, ఎస్. రఘు, ఎడబ్ల్యుటి రాజ్యలక్ష్మి, తావుర్యనాయక్, శారద, సరోజ, ఆయా మంగమ్మ, ఆశ వర్కర్ సంతోషరాణి తదితరులు పాల్గొన్నారు.

12వ రోజుకు విఆర్‌ఎల దీక్ష

ఉప్పునుంతల, ఆగస్టు 5 ప్రభాతవార్త: తమకు న్యాయం చేసేంత వరకు ఉద్యమం ఉధృతం చేస్తామని విఆర్‌ఎల జెఎసి ఛైర్మన్ రమణమ్మ హెచ్చరించారు. విఆర్‌ఎలకు న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చాలని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న నిరాహార దీక్ష శుక్రవారంతో12వ రోజుకుచేరాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని వారు తీర్మాణించారు. డైరెక్టు రిక్రూట్‌మెంట్, పేస్కేల్, వారసులకుఉద్యోగం, పదోన్నతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ దీక్షలో విఆర్‌ఎల జెఎసి ఛైర్మన్ రమణమ్మతో పాటు ఆంజనేయులు, బాలయ్య, ప్రధాన కార్యదర్శి శంకరయ్య, స్వప్న, సైదులు, శ్రీను, బాలపీరు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు నిరసన దీక్షకు మద్దతు తెలిపిన అఖిలపక్ష ఐక్యవేదిక

దీక్షలో పాల్గొన్న నాయకులు

వనపర్తి టౌన్, ఆగస్టు5 ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం సమావేశంలోని చట్టబద్ధత కల్పించాలని వనపర్తి జిల్లా కేంద్రంలో చేపట్టిన నిరసన దీక్షకు అచలపక్ష ఐక్యయవేదిక మద్దతు తెలిపింది. ఈసందర్భంగా అచలపక్ష ఐక్య వేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, కోకన్వీనర్ చిరంజీవి, ఉపాధ్య క్షుడు వెంకటేష్, సాటిపి సతీష్, అడ్వకేట్ ఆంజనేయులు తదితరులు మాట్లాడుతూ దశాబ్దాలుగా ముందంబు కృష్ణ మాదిగ చేపట్టిన వర్గీకరణ బిల్లుపై కొన్ని రాష్ట్రాలు ప్రభుత్వాలు నేరుగా మద్దతు తెలుపగా మరికొన్ని రాష్ట్రాలు ఇన్‌డైరెక్ట్‌గా మద్దతు తెలుపుతున్నాయని అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పెడ చెవిన పెట్టి రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నాయి అని అన్నారు. ఇంటర్నెట్ కేంద్రం ఇప్పుడు నడుస్తున్న పార్లమెంట్ సమావేశాల్లోనే ఈ బిల్లుకు ఆమోద ముద్ర వేసి చట్టబద్ధత కల్పించాలని అధ్యక్షుడు సతీష్ యాదవ్ డిమండ్ చేశారు. లేని యెడల ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడే ప్రతి ఒక్కరి వెంట అచలపక్ష ఐక్య వేదిక నడుస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. సుదీర్ఘకాలంగా పోరాడుతున్న మందకృష్ణ మాదిగకు ఎల్లప్పుడు తమ మద్దతు ఉంటుం దని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ జిల్లా కన్వీనర్ రాజనగరం రాజేష్, గంధం నాగరాజు, ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు గద్వాల కృష్ణ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వెంకటస్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు చెన్నకేశవులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబసభ్యులకు పరామర్శ

దేవరకద్ర రూరల్, ఆగస్టు5 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం చౌదర్‌పల్లిలో గ్రామ మాజీ సర్పంచ్, మన్యంకొండ దేవస్థానం పాలకమండలి సభ్యుడు కుర్మయ్య కుటుంబసభ్యులను శుక్రవారం టీఆర్‌ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కెంగూరి శ్రీకాంత్‌యాదవ్ పరామర్శించారు. కుర్మయ్య తల్లి నంది నర్సమ్మ అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొన్న కెంగూరి శ్రీకాంత్‌యాదవ్ ఆ గ్రామానికి వెళ్ళి ఆమె పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు.

జీఎస్టీ నిరసనలో దేవరకద్ర నేతలు

దేవరకద్ర రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త: దేవరకద్ర నియోజకవర్గంలో శుక్రవారం జరిగిన కాంగ్రెస్ చేపట్టిన జీఎస్టీ నిరసనలో దేవరకద్ర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే నిత్యవసర వస్తువులపై జీఎస్టీ ఎత్తివేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి జి. మధుసూధన్‌రెడ్డి(జియంఆర్), సంయుక్త కార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండ ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

మన్యంకొండ దేవస్థానంలో కొనసాగుతున్న శాంతిహోమం

దేవరకద్ర రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త: జిల్లాలోని మన్యకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రావణమాసాన్ని పురస్కరించుకొని దేవస్థానంలో నిర్వహించే శాంతిహోమం ముమ్మరంగా కొనసాగుతుంది. ఈ కార్యక్రమాన్ని దేవస్థానం గర్భగుడిలో పురోహితులు సాంప్రదాయరీతిలో నిర్వహిస్తున్నారు. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా స్వామివారిని రకరకాల పూలు, వివిధ ఆభరణాలతో సర్వాంగసుందరంగా అలంకరించారు. సెప్టెంబరు 1 వరకు దాదాపు నెల రోజుల పాటు ప్రతిరోజు దేవస్థానంలో ఈశాంతిహోమం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అలాగే బుధ, గురు, శుక్రవారాలలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించనున్నారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి శేషవాహనసేవ నిర్వహిస్తారు. అలాగే దేవస్థానం అనుబంద దేవాలయమైనశివాలయంలో కూడ భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు. అలాగే దిగువకొండ వద్దనున్న శ్రీ అలివేలు మంగతాయారు, లక్ష్మీనరసింహ్మ దేవాలయాలలో కూడ శ్రావణమాసాన్ని పురస్కరించుకొని భక్తులు పూజలు నిర్వహిస్తున్నారు. ఈ పూజా కార్యక్రమంలో దేవస్తానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, అళహరి రాయకృష్ణ, ఈఓ పురేందర్‌కుమార్, పర్యవేక్షకుడు నిత్యానంద చారి, ప్రధాన పూజారులు రాజేశ్, నరసింహ్మయ్య, పాలకమండలి సభ్యులు పాల్గొంటున్నారు.

పెంచిన ధరలకు నిరసనగా కాంగ్రెస్ ధర్నా

మాట్లాడుతున్న జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి

గద్వాల ప్రతినిధి, ఆగస్టు5 ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ధరలకు నిరసన కార్యక్రమం చేపట్టారు. జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన ధరల మీద నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యం ధరలు పెంచుకుంటూ పోతున్నారు. అందు వల్ల ప్రజలు చాలా ఇబ్బందికి గురువుతున్నారని, నిత్యావసర ధరలు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, కరెంటు ఛార్జీలు, ఆర్టీసి ఛార్జీలు ఇలా ప్రతి ఒక్కటి పెంచుకుంటూ పోతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సరైన సమయంలో ప్రజలు గుణపాఠం చెబుతారని ఆ సమయం చాలా తొందరలోనే వస్తుందని చెప్పారు. గత 8 సంవత్సరాల పరిపాలనను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యం ప్రజల మీద భారాలు వేస్తూ ఇది కాకుండా ప్రభుత్వ ఆస్తులు అమ్ముకుంటూ పబ్బం గడుపుకుంటున్నారు. గద్వాల అభివృద్ధికి చేసిన పార్టీ ఏదైనా ఉంటే అది కాంగ్రెస్ పార్టీయేనని టిఆంఎస్, బిజెపి పార్టీలు వట్టి మాటలు చెప్పుకుంటూ లేనిపోని భయం ప్రజలలో సృష్టించి ప్రజలను మభ్యపెట్టి గెలవడానికి ప్రయత్నిస్తున్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి, మాజీ ఎంపిపి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు ఉమాదేవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ శంకరన్న, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాజీవ్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ కౌన్సిలర్ గద్వాల టౌన్, కాంగ్రెస్ అధ్యక్షులు ఇసాక్, రాష్ట్ర ఓబిసి సెల్ కార్యదర్శి షేక్షావలి ఆచారి, మండల అధ్యక్షులు గౌస్, నల్లారెడ్డి, శ్రీకాంత్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు, జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ షేక్ జమాల్, జిల్లా ఎన్‌ఎస్‌యుఐ అధ్యక్షులు వెంకటేష్, జిల్లాయువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఇలియాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దినేష్, సోషల్ మీడియా పార్టీలు లాల్‌గౌడ్, సేవాదళ్ శివరాజ్, రఘునాయుడు, ప్రసాద్, అలెగ్జాండర్, కౌసర్‌బేగ్, మహెందర్, కిఫాయత్, ముక్రం, రఫి, వీరేష్, బీసన్న, రాము, పరుష, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నారాయణపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త: అచల భారత కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల వైఖరికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాలలో ధర్నాలు నిర్వహించాలని పిలుపునిచ్చిన సందర్భంగా మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మాజీ జడ్పీ వైస్లోర్ లీడర్ వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో తీవ్రమైన ఆర్థిక మాంద్యం, అడ్డగోలుగా పెరిగిన నిత్యావసర వస్తువులు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపు, జీఎస్టీ పెంపు, నిరుద్యోగం, అగ్నిపథ్, రాష్ట్రంలో వరదలు తది తర అంశాలపై ఏఐసిసి పిలుపు మేరకు ధర్నా నిర్వహించడం జరిగింది. జీఎస్టీ విధానంతో సామాన్యమైన ప్రజలు తీవ్రమైన పన్నుల భారం పడుతున్న సందర్భంగా నిత్యావసర సరుకుల ధరలు ఆకాశా న్నంటాయి. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను నియంత్రించి వెంటనే సామాన్య ప్రజలకు గ్యాస్, పెట్రోల్, డీజిల్ అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. జీఎస్టీ విధానాన్ని రద్దు పర చాలని, అకాల వర్షాల వల్ల వేసిన పంటలు మొలకెత్తకపోవడం, రైతులు తీవ్రంగా నష్టపోవడం, పంట నష్టాలను అంచనా వేసి నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. రోజు రోజుకు పెరుగుతున్న నిరుద్యోగం, నిరుద్యోగుల్లో ఉద్యోగ అవకాశాలు లేక పోవడం నిరాశకు లోనుకావడం చాలామంది నిరుద్యోగులు ఆత్మబలిదానాలు కావడం చాలా బాధాకర మన్నారు. కార్యక్రమంలో బి.నర్సింలు, బి.గణేష్‌కుమార్, విఘ్నేశ్వర్‌రెడ్డి, చెన్నయ్యసాగర్, గొల్లపల్లి నారాయణ, రవికుమార్, నాగేందర్, కృష్ణారెడ్డి, వివేక్‌వర్ధన్‌రెడ్డి, శరణప్ప, అయ్యపురెడ్డి, మహేష్, బోయ వెంకటేష్, మహ్మద్ అస్సా ముద్దిన్, మహ్మద్ ఫయాజ్, కల్లూరి గోవర్ధన్, రాఘవేందర్, టేకుల పల్లి కృష్ణయ్య, ఆనందగౌడ్, నరసింహ

వినతి పత్రం సమర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నిరసన తెలియజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

రాజు, కావలి రాజేందర్, రాములు, లకిడి దొడ్డి మహేష్, రాము, అంజి, నరసింహ, గొల్లపల్లి సూర్యకుమార్, సలీం, జావిద్, ఖలీల్, నరేష్, ఓబులేష్, కృష్ణయ్య, చందర్, కురుమయ్య, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మూసాపేట, ఆగస్టు 5 ప్రభాతవార్త: మండల కేంద్రంలో శుక్రవారం ఏఐసిసి, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, సిలిండర్, ఎరువులు, వంట నూనె ధరలు తగ్గించాలని నిత్యావసరాలు, మెడిసిన్‌పై జీఎస్టీ ఎత్తివేయాలని, అగ్నిపథ్ రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్, ఆర్టీసి ఛార్జీలు తగ్గించాలని, రిజిస్ట్రేషన్ చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా టిపిసిసి కార్యదర్శి మధు సూదన్‌రెడ్డి, టిపిసిసి ఆర్గనైజర్ కొండ ప్రశాంత్‌రెడ్డి ఈ ధర్నా సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అడ్డు, అదుపు లేకుండా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచుతూ పోతుందని అన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి మోడీ ప్రభుత్వం పేద ప్రజల రక్తాన్ని తాగుతోం దని ఆవేదన వ్యక్తం చేశారు. రోజు రోజుకు ధరలు పెరుగుతంటే పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఏవిధంగా బతకాలని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం తానేమి తక్కువ కాదన్నట్లుగా విద్యుత్ ఛార్జీలు, బస్ ఛార్జీలు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచుతూ ప్రజలపై భారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలను అదుపు చేయాలని లేని పక్షంలో రాబోయే రోజుల్లో ప్రజలందరిని కలుపుకుని కాంగ్రెస్ పార్టీ పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో టిపిసిసి సంయుక్త కార్యదర్శి కాటం ప్రదీప్‌కుమార్‌గౌడ్, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొండా ప్రశాంత్‌రెడ్డి, జిల్లా, నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మూసాపేట మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, పార్టీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు

శివాలయంలో సామూహిక వ్రతాలు నిర్వహిస్తున్న మహిళా భక్తులు

ఉప్పునుంతల, ఆగస్టు5 ప్రభాతవార్త: శ్రావణమాసంలో వచ్చే పర్వదినాల్లో భాగంగా రెండో శుక్రవారం వరలక్ష్మి వ్రతం ఎంతో పవిత్రమైనదని మహిళలు ఆలయం వద్ద సామూహికంగా వ్రతాలు నిర్వహించారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల శివాలయంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలోపాల్గొని సామూహిక వ్రతాలు నిర్వహించారు. అంతకు ముందు ఆలయంలో అభిషేకం, హారతి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు శ్రీనివాసశర్మ ఆలయ ప్రాంగణంలో మహిళలచే వ్రతాలు చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ సరితానంతరెడ్డి, మహిళా భక్తులు కట్ట సుగుణమ్మ, అనిత, కట్ట రమణదేవి, కర్నాటి సుమలత, జ్యోతి, లక్ష్మి, సునితలతో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన నేతలు: శ్రావణ మాసంలో రెండవ శుక్రవారం వరలక్ష్మి వ్రతం జరుపుకుంటున్న మండల ప్రజలకు ఎంపిపి అరుణా నర్సింహారెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ సత్తు భూపాల్‌రావు, అచ్చంపేట పాలశీతలీకరణ కేంద్రం ఛైర్మన్ గోపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్టానంతరెడ్డి, సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు, టిఆర్‌ఎస్ సీనాయర్ నాయకుడు చంద్రశేఖర్‌రెడ్డిలు ప్రత్యేకంగా ప్రజలకు అభినందనలు తెలిపారు.

మక్తల్, ఆగస్టు 5 ప్రభాతవార్త: శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రత పర్వదినం సందర్భంగా శ్రీ సరస్వతి శిశుమందిర్ మక్తల్ పాఠశాలలో మహిళా మాతృమూర్తులతో సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా శ్రీ రాఘవేంద్రరావు మాట్లాడుతూ హిందూ జీవన విధానంలో మహిళలకు అత్యంత విశిష్టమైన కార్యక్రమాలలో వరలక్ష్మి వ్రతం చాలా ప్రత్యేకమైనదని ఈరోజున ఆ వరలక్ష్మి దేవిని ఆరాధించడం వల్ల వారికి అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని అన్నారు. స్త్రీమూర్తుల ద్వారానే ఒక ఆదర్శవంతమైన కుటుంబం, సమాజ నిర్మాణం అవుతాయని అలాంటి మాతృమూర్తులు నేడు భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రతమాచరించి కుటుంబానికి, సమాజానికి అష్టైశ్వర్యాలు అందించాలని తల్లికి నివేదించుకుంటారని అన్నారు. నేటి సమాజానికి విద్య మాత్రమే కాకుండా విలువలు, సంస్కృతి, సంప్రదాయాలు కూడా ముఖ్యమని అలాంటి విద్యను అందించడంలో శిశుమందిరాల కృషి ఎంతో ఉన్నతమైనదని అన్నారు. సమాజంలో భక్తి భావన పెంచాలనే ఒక ఉన్నత ఆశయంతో సామూహిక వరలక్ష్మి వ్రతం మహోత్సవం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సమాజంలో భక్తిభావన పెంచాలనే ఒకఉన్నత ఆశయంతో సామూహిక వరలక్ష్మివ్రతం మహోత్సవం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఆదర్శ వంతమైన కుటుంబ నిర్మాణం కోసం ప్రతి మాతృమూర్తి కృషి చేయా లని అందుకు వరలక్ష్మిదేవి కృపాకటాక్షాలు అందరికి ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రబంధకారిణి, సభ్యులు రఘుప్రసన్నభట్, మనసాని వెంకటేష్, కావలి వెంకటేష్, ప్రతాప్‌రెడ్డి, చంద్రశేఖర్, శ్రీనివాస్, నర్సింహారెడ్డి, మాతృమూర్తులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహిస్తున్న దృశ్యం

సగర ఉప్పర కుల గణన కార్యక్రమం

శ్రీరంగాపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త: మండల కేంద్రంలో సగర ఉప్పర సంఘం భవనం దగ్గర శుక్రవారం వనపర్తి జిల్లా సగర సంఘం అధ్యక్షులు తిరుపతయ్య సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిలుక సత్యం సాగర్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ చీర్ల విష్ణు సాగర్ ఆధ్వరన్యంలో సగర ఉప్పర కులగణన సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. జిల్లా అధ్యక్షుడు తిరుపతయ్య సాగర్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఏడున్నర సంవత్సరాలు గడుస్తున్న సగరులు ఆశించిన ఫలాలు పొందలేకపోతున్నామని కులమత ప్రతిపాదన కొనసాగుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో మన జాతి అణచివేతకు గురువుతుందని, ఆర్థిక సామాజిక రాజకీయ సమానత్వమే లక్ష్యమని ప్రకటనలు చేస్తున్న రాజకీయ పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చి స్వార్థ రాజకీయ ప్రయోజనా లకు పెద్దపీట వేస్తున్నాయనీ, ధన బలం జనబలం ఉన్న సామాజిక వర్గాలకు మాత్రమే ప్రాధాన్యతనిస్తూ రాజకీయ పార్టీలు పాలన విధానాలను కొనసాగిస్తున్నాయి. దీంతో ఒకప్పుడు రాజ్యాలు ఏలిన సగర చక్రవర్తి, దిలీపుడు, భగీరథుడు, శ్రీరామచంద్రుడు, భరతుడు లాంటి మహానుభావుల వారసత్వంగా గొప్పలు చెప్పుకుంటున్న సగర ఉప్పరి జాతి నేటి సమాజంలో అన్ని రంగాలలో అణచివేతకు గురైంది సగరులు దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారు. ఆర్థికంగా, రాజకీయంగా చతుకులబద్ధ సగరులను ఈ రాష్ట్రంలో పాలకుల పుణ్యమా అని బీసీ-డీ లో కొనసాగిస్తున్నారు. సగరులను బీసీడీ నుంచి బీసీ-ఏ లోకి మార్చేవరకు కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మంది సగరులను నిర్మాణరంగ కార్మికులుగా గుర్తించే వరకు సగర కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులు కేటాయించే వరకు సగరులను నిర్మాణరంగ కార్మికులుగా గుర్తించి ఇతర కులాలను ఆదుకున్నట్లుగా సగరులకు ప్రభుత్వ కాంట్రాక్ట్ పనులలో ధరావతు సొమ్ము లేకుండా జీఓ 59 నుంచి 29ని సవరణ చేసి పనుల రిజర్వేషన్ శాతాన్ని కనీసం 30% వరకు పెంచే వరకు 1992వ సంవత్సరంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 72 చట్ట ప్రకారం ఈ రాష్ట్రంలో 50 సంవత్సరాలు పైబడిన సగరులకు పించన్ పథకం అమలు అయ్యే వరకు ఉద్యమిస్తామని ఈ కులగణన ముఖ్య ఉద్దేశం కూడా మన రాష్ట్రంలో సగరుల సంఖ్య ప్రభుత్వానికి తెలియజేయడం కోసమే కార్యక్రమం ఆన్‌లైన్ అప్లికేషన్ ద్వారా చేస్తున్నామని ఆయన అన్నారు .కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చీర్ల శివసాగర్, సగర సంఘం మండల అధ్యక్షుడు చంద్రమౌళి, గ్రామ కమిటీ అధ్యక్షుడు చీర్ల విష్ణు సాగర్, ఉపాధ్యక్షుడు గుంటి కృష్ణయ్య, నాగరాల వేముల శ్రీధర్, గుంటి మహేష్, శేరుపల్లి రాంచంద్రయ్య, రాజు, శ్రీను, చీర్ల బాలకృష్ణ, గుంటి శివ సాగర్, తదితరులు పాల్గొన్నారు .

కుల గణన సభ్యత్వ నమోదులో పాల్గొన్న సగర సంఘం సభ్యులు

గోప్లాపూర్‌లో ఫైడే డ్రైడే..

పాన్‌గల్, ఆగస్టు5 ప్రభాతవార్త: మండల పరిధిలోని గోప్లాపూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ఫైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఇంటి ఆవరణలో చాలా రోజులుగా నిల్వ ఉన్న నీటి కుళాయిలు ఇతర పాత్రల నుంచి నీటిని పారబోసి చాలా రోజులు నీటి నిల్వలు ఉండడం ద్వారా జరిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. శుభ్రత లేని నీటిలో తోక పురుగులు ఏర్పడి ఆ తరువాత దోమలు తయారై వాటి నుండి పలురకాల విషజ్వరాలు వచ్చే ప్రమాదం ఉంటుందని తెలిపారు. ఇంటి ఆవరణలో రోడ్లపై మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తెలిపారు. అందుకోసం గ్రామాలలో ప్రజ

ఎస్సీల ఎబీసీడీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి

8 ఏళ్ల క్రితం బీజేపీ ఎస్సీలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి: జిల్లా ఎమ్మార్పీఎస్ కన్వీనర్ రాజనగరం రాజేష్ మాదిగ

వనపర్తి టౌన్,ఆగష్టు5 ప్రభాతవార్త: ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణ బిల్లును కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వెంటనే పార్లమెంట్ లో ప్రవేశపెట్టి ఎన్నో ఏళ్లుగా వర్గీకరణ కోసం ఎదురు చూస్తున్న దళితులను ఆదుకోవాలని జిల్లా ఎమ్మార్పీఎస్ కన్వీనర్ రాజనగరం రాజేష్ మాదిగ పిలుపునిచ్చారు . వనపర్తి జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన ధర్నా నిరసన కార్యక్రమానికి వనపర్తి ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ రాజనగరం రాజేష్ మాదిగ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథి లుగా మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు సతీష్ యాదవ్, గద్వాల కృష్ణ హాజరయ్యారు. ఈ సంద ర్భంగా అచలపక్ష ఐక్య వేదిక కన్వీనర్ మాట్లాడుతూ దేశాన్ని పరిపాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం 8 సంవత్సరాల క్రితమే మా పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏబీసీడీ వర్గీకరణను పార్లమెంట్ లో ప్రవేశపెట్టి చట్ట బద్ధత కల్పిస్తామని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు, ప్రధాన మంత్రి పోటీలో ఉన్నటువంటి నరేంద్రమోదీ కూడా అనేక సభలలో మాట్లాడారు దాని తో పాటు ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాన్య మంద కృష్ణ మాదిగ కు మద్దతు లేఖలు కూడా ఇచ్చారు . అనం తరం అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం 8 సంవత్సరాలు అవుతున్న నేటి వరకు కూడా పార్లమెంట్‌లో బిల్లు పెడితే జాతీయ, ప్రాంతీయ పార్టీలు రాజ్యసభలో, లోక్ సభలో మద్దతు ఇస్తాం అని చెప్పిన ఎస్సీ వర్గీకరణ కు ఎలాంటి అడ్డం కులు లేకపోయిన ఎస్సీ వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించడంతో తాత్సారం చేస్తున్న బీజేపీ కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి నిరసిస్తూ నేడు అనేక రాష్ట్రాలలో ఈ వర్షాకాలం పార్లమెంట్ సమావేశాలలో బిల్లు పెట్టి చట్ట బద్ధత కల్పించాలని ధర్నా నిరసన కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు . ఇప్పటికయిన బీజేపీ మోదీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ యెడల నిర్లక్ష్యం వహిస్తే వచ్చె ఎన్నికల్లో ఓట్ల ద్వారా గట్టిగా బుద్ధి చెప్పడానికి ఎస్సీలోని 59 కులాలు సిద్ధంగా ఉన్నాయని ఆయన తెలి పారు. ఎస్సీ వర్గీకరణ లేకపోవడం వల్ల గత 18 సంవత్సరాల నుండి విద్య, ఉద్యోగ, రాజకీయ, ఉపాధి రంగాలలో మాదిగ, మాదిగ ఉపకులాలకు తీవ్రమైన నష్టం జరిగిందని తెలిపారు . కార్యక్రమంలో గంధం నాగరాజు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటింగ్ కమిటీ అధ్యఓడు చిరంజీవి, అచలపక్ష ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు ఏడవెల్లి భాస్కర్, ఎస్సీ

నిరసన కార్యక్రమం చేపడుతున్న నాయకులు

ఉపకులాల ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, వైఎస్ఆర్‌టీపీ రాష్ట్ర కార్యదర్శి తగవుల వెంకటస్వామి, మాదిగ ఉద్యోగుల సమాఖ్య సీనియర్ నాయకులు ఆంజనేయులు, తెలంగాణ ప్రజల పార్టీ వనపర్తి జిల్లా నాయకులు కొమ్ము చెన్నకేశవులు, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ సీనియర్ నాయకులు పతీష్, వైఎస్ఆర్ టీపీ జిల్లా నాయకులు గట్టు స్వామి, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు .

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

ధర్నా నిర్వహిస్తున్న విఆర్ఎలు

గండీడ్,ఆగస్టు 5,ప్రభాతవార్త: తహసిల్దార్ కార్యాలయం ముందు విఆర్ఎల నిర వధిక దీక్షకు అంబేద్కర్ సంఘాలు, డిఎస్‌పి, భవన నిర్మాణ కార్మిక సంఘం, సిఐటియు, ఇతర బహుజన సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కెసిఆర్ 09.09.2020 అసెంబ్లీ సాక్షిగా ప్రక టించిన విఆర్ఎలకు పేస్కేల్ వెంటనే అమలు చేయాలన్నారు. విఆర్ఎలకు వెంట నే పదోన్నతులు ఇవ్వాలని, 50 సంవత్సరాలు పైబడిన విఆర్ఎల వారసులకు ఉద్యోగం ఇస్తూ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలన్నారు. కార్యక్రమంలో సలహా దారులు కప్లాపూర్ ఆశన్న మాజీ ఎంపిటిసి, ఉమ్మడి పాలమూరు జిల్లా అంబే ద్కర్ సంఘం అధ్యక్షుడు బోరు కృష్ణయ్య, గండీడ్ మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గుముడాల చెన్నప్ప, డీఎస్పీ మండల అధ్యక్షుడు పసుల శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఎం. పకీరయ్య, మల్కన్న,రంగారెడ్డిపల్లి బాలయ్య,సల్కరిపేటనాగరాజు, హస్నాబాద్ వెంకటయ్య, మెట్టు మొగులయ్య,గండీడ్ అశోక్‌కుమార్,బ్యాండ్ శ్రీనివాస్, చిట్యాల ప్రవీణ్ కుమార్, మండల స్థాయి విఆర్ఎలు పాల్గొన్నారు.

ఓటర్ ఐడీకార్డుకు ఆధార్‌ను అనుసంధానం చేసుకోవాలి

సంధ్య,తహసీల్దార్ పెద్దమందడి

పెద్దమందడి,ఆగష్టు 5 ప్రభాతవార్త: ఓటర్ జాబితాలో పేరున్న ప్రతి ఒక్కరు ఓటర్ గుర్తింపు కార్డుకు ఆధార్ నెంబర్‌ను అనుసంధానం చేసుకోవాలని పెద్ద మందడి తహసిల్దార్ సంధ్య పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు 6-బి ఫాం ద్వారా తమ ఆధార్ నెంబర్‌ను సంబందిత బీఎల్ఓ (అంగన్వాడీ కార్యకర్త)లకు అందివ్వాలని ఆమె సూచించా రు. ఏ ఓటర్ దగ్గరనైనా ఆధార్ లేకపోతే ఎన్నికల అధికా రులు సూచించిన ఇతర డాక్యుమెంట్ లను 6-బి ఫారం ద్వారా ఆన్‌లైన్ సమర్పించాలని ఆమె కోరారు.

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఇచ్చిన హామీని అమలు చేయాలి

వీఆర్ఏల సమ్మెలో మాట్లాడుతున్న రాష్ట్ర కోకన్వీనర్ గోవింద్

అమరచింత,ఆగష్టు 5 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో వీఆర్ఏ లకు పేస్కేల్ ఇస్తానని సాక్షాత్ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన ఇప్పటి వరకు అమ లు చేయడం లేదని రాష్ట్ర వీఆర్ఏల సంఘం ఐక్యకార్యచరణ రాష్ట్ర కోకన్వీనర్ గోవింద్ అన్నారు. శుక్రవారం అమరచింతలో తహసిల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏల ధర్నా శిబిరాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వీఆర్ఏ ల సమస్యలు పరిష్కరించాలని గత 12 రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏ ల సమస్యలు పరిష్కరించడం లేదని సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసా గిస్తామని ఆయన తెలిపారు. అలాగే అర్హులైన వీఆర్ఏలకు ప్రమోషన్ ఇవ్వా లని, మరణించిన వీఆర్ఏల కుటుంబంలో ఉద్యోగ అవకాశం కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి ఆ్రమ తహసిల్దార్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం వెట్టి చాకిరి చేస్తున్న వీఆర్ఏ ల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందన్నారు. అనంతరం వీఆర్ఏలు చేస్తున్న నిరవధిక సమ్మెకు ఉపా ధ్యాయులు మద్దతు ప్రకటించి మాట్లాడారు. కార్యక్రమంలో మహిమూద్, ముని స్వామి,రవికుమార్, నారాయణ,వెంకటన్న,విష్ణు,అర్జున్, శ్రీనివాసులు, గోవర్ధన్, ఆయాగ్రామాల వీఆర్ఏ లు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ ధర్నా

నాగర్‌కర్నూల్,ఆగస్టు 5 ప్రభాతవార్త : ఏఐసిసి, టిపిసిసి ఆదేశాల మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ పోకడలపై రాష్ట్రంలో పెరుగుతున్న నిత్యావసర ధరలు పెట్రోల్, డీజిల్ ధరలకు నిరసనగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని గాంది పార్కు నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యా లయం వద్ద ధర్నా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఈ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులుమాట్లాడుతూ నిత్యావసర ధరలుపెంచి పేద ప్రజల నెత్తిన భారం మోపుతున్నాయని ఈ ప్రభుత్వాలు గుర్తెరగాలన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు నిరాశ్రయులైన వరదబాధితులకుఎలాంటి సహాయ సహకారాలు అందిం చలేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును విమర్శించారు. పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు జగదీశ్వర్‌రావు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రోహిణి గోవర్ధన్‌రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి అర్థం రవికుమార్, నాయకులు రంగినేని జగదీశ్వరుడు, రాముయాదవ్, కట్ట అనంతరెడ్డితో పాటు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

భక్తి శ్రద్ధలతో సామూహిక వరలక్ష్మి వ్రతాలు

దేవరకద్రలో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు

దేవరకద్ర రూరల్,ఆగస్టు 5 ప్రభాతవార్త: దేవరకద్ర మండలంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రత వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది మండ లంలోని ఆయా గ్రామాలలో శ్రావణ శుక్రవారం సందర్భంగా ఈ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అందులో భాగంగానే స్థానికంగా ఈ వ్రత వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేవరకద్రలోని అలంపల్లి బాల మణెమ్మ ఇంట్లో బొమ్మల కొలువు నిర్వహించారు. ఈ బొమ్మల కొలువు చూపరులను ఎంతగానో ఆకట్టుకొంది. దేవతామూర్తుల బొమ్మలను ఆకర్షనీ యంగా అలంకరించి పేర్చారు. ఈ సందర్భంగా వివిధ పూజలను కూడ నిర్వహించారు. దేవాలయాలలో కూడ పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానికంగా పలువురు వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు.

ఆయా గ్రామలలో: దేవరకద్ర మండలంలోని ఆయా గ్రామాలలోని దేవాల యాలలో కూడ శ్రావణ శుక్రవారం సందర్భంగా పలు పూజలు నిర్వహిం చారు. అలాగే భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. దీంతో గ్రామాలలో ఒక్క సారిగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

కల్వకుర్తి, ఆగస్టు 5, ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని శ్రీశ్రీశ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవీ దేవాలయంలో శ్రావణమాసం రెండవ శుక్రవారాన్ని పురస్కరించుకొని దేవాలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్‌బాబు ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మి వ్రతాల కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారికి ఉదయం ప్రాత:కాల పూజలు, అభిషేకం, మరియు ప్రత్యేక పూజలు నిర్వ హించారు.వాసవీక్లబ్, వాసవి, వనితాక్లబ్, ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్య

వ్రతాలు నిర్వహిస్తున్న మహిళలు

లో పాల్గొని సామూహిక వరలక్ష్మి వ్రతాల కార్యక్రమాలు చేపట్టారు. అనం తరం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో భోజన, ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.

రాజాపూర్,ఆగస్టు 5 ప్రభాతవార్త: రాజాపూర్ మండల కేంద్రంలోని శ్రీ హనుమాన్ దేవాలయంలో వరలక్ష్మి వ్రత కార్యక్రమం భక్తి శ్రద్ధలతో భక్తులు నిర్వహించారు. శ్రావణమాసానికి పరిపూర్ణత, పరిపక్వతను తీసుకొచ్చేది వర లక్ష్మి వ్రతమని, పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం ఈ వ్రతాన్ని ఆచరించడం ఆనవాయితీ అని పలువురు పేర్కొన్నారు. శ్రవణం పేరిట వచ్చే మాసంలో ఈ వ్రతాన్ని చేస్తే విశేష ఫలితాలు దక్కుతాయని, నిత్య సుమంగళిగా వర్ధి ల్లాలని మహిళలు ఈవ్రతం చేస్తారు. ముఖ్యంగా దక్షిణాదిలో వరలక్ష్మి వ్రతా న్ని వివిధ సంప్రదాయాల్లో ఆచరిస్తారు. ఈ వ్రత కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, గ్రామపెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అడ్డాకుల,ఆగస్టు 5, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని శ్రీ షిరిడీ శివాంజ నేయ స్వామి దేవాలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం భక్తులకు ఆలయ పూజారి రాజేష్ స్వామి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

సామూహిక వరలక్షి వ్రతాలు చేస్తున్న మహిళలు

స్టాంపు ముద్రణ యంత్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

అయిజ, ఆగస్టు 5, ప్రభాతవార్త: పట్టణానికి చెందిన స్టాప్ వెండర్ రాజు నారాయణ ఆధ్వర్యంలో ఊతన స్టాంప్ ముద్రణ యంత్రాన్ని ఎమ్మెల్యే అబ్ర హం శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బ్యాంకుల ద్వారాసకాలంలో రుణాలు పొందేందుకు, ప్రభుత్వ స్టాంప్ డ్యూటీ చెల్లింపు ప్రక్రియ సత్వరమే నిర్వహించుకునేందుకు ప్రభుత్వం స్టాంప్ వెండర్ల ను నియమించిందని, అందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వం మొట్ట మొదటి సారిగా జోగుళాంబ గద్వాల జిల్లాలోని అయిజ పట్టణానికి చెందిన ఎన్.జె. రాజునారాయణ స్టాంప్ వెండర్‌గా అవకావం కల్పిస్తూ ముద్రణ యంత్రాన్ని మంజూరి చేసిందన్నారు. బ్యాంకు రుణాల కోసం తాపత్రయపడే లబ్దిదారులుఫైనాన్స్ కార్యాలయాల చుట్టూ,రిజిస్ట్రేషన్ కార్యాలయాల చుట్టూ తిరిగి సమయం వృదా చేసుకోకుండా ఈ ముద్రణ యంత్రం ద్వారానే స్టాంపు లను పొందేందుకు అవకాశం లభిస్తుందన్నారు. బ్దిదారులు గద్వాల, అలం పూర్ తదితర రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వెళ్లకుండా స్టాంపులను సకాలంలో పొందేందుకు అవకాశం లభిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని అయిజ, మల్దకల్, గట్టు, రాజోళి, వడ్డేపల్లి తదితర మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకో వాలన్నారు. జిల్లాలోని బ్యాంకుల ద్వారా రుణాలు పొందే అవకాశాలు, ప్రభు త్వ స్టాంపు డ్యూటీ చెల్లింపు దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

స్టాంపు ముద్రణ యంత్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అబ్రహం

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్‌రెడ్డి, మున్సి పల్ చైర్మన్ చిన్న దేవన్న, వైస్ చైర్మన్ నర్సింహులు, జడ్పిటిసి భర్త నర్సిం హారెడ్డి, టిఆర్ఎస్ మహిళా నాయకురాలు రంగు సుమలత, స్థానిక టిఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా వాసవిమాత పల్లకిసేవ

దేవరకద్ర రూరల్,ఆగస్టు5 ప్రభాతవార్త: దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాఎ రమేశ్వరి దేవస్థాన ంలో శుక్రవారం అమ్మవారి పల్లకి సేవకార్యక్రమాన్ని అత్యం త ఘనంగా నిర్వహించారు.ప్రతి శుక్రవారంఈ కార్యక్రమాన్ని అత్యంథ ఘనంగా నిర్వహిస్తారు.అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వ హించారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా కూడ పలు పూజలు నిర్వహిం చారు. అమ్మవారిని పల్లకిలోతీసుకొని దేవస్థానంచుట్టూ ప్రదిక్షణలు నిర్వహిం చారు.పురోహితుల వేధమంత్రాలు,భక్తులు హరినామశ్చ రణల మద్య ఈ సేవ ముందుకు కదిలింది.అనంతరం అమ్మవారి సన్నిధిలో అర్చకుడు హరిశంకం ర్శర్మ అధ్వర్యంలోప్రత్యేక అభిషేకాలు,అర్చనలుతదతరపూజలు నిర్వహించా రు. ఈ సందర్భంగా అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

ఘనంగా కుంకుచార్చన: దేవస్థానంలో శ్రీచక్రాలతో అమ్మవారికి కుంక మార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళల అధ్వర్యంలో అలితా

దేవరకద్రలో వాసవిమాతకు పూజలు చేస్తున్న భక్తులు

సహస్రనామపారాయణం పూజా కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. మహా మంగళ హారతి,ప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. స్థానిక గుద్దెటి లక్ష్మణ్,శారద కుటుంబ సభ్యుల అధ్వర్యంలో భక్తులకు అల్పా హారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ కల్వ కన్నయ్య శెట్టి,జిల్లా యువజన సంఘం కార్యదర్శి దోమహరికాంత్‌లతో పాటు స్థానిక

33 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

ఉండవెల్లి, ఆగస్టు 5, ప్రభాతవార్త: ఉండవెల్లి మండల పరిధిలోని పుల్లూరు గ్రామ శివారులో 33 క్వింటాళ్ల 35 కేజీల పిడిఎస్ బియ్యాన్ని శుక్రవారం తెల్లవారుజామున అధికారులు పట్టుకున్నారు. పుల్లూరు గ్రామ శివారులో గిరిధర్ కాలనీలోఅక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని నిల్వ ఉంచారనే సమాచారం మేరకు హైదరబాద్ విజిలెన్స్ అధికారులు అడిషనల్ ఎస్పి ద్రోణాచార్యులు, తహశీల్దార్ ప్రభాకర్, ఎస్సై సాంబశివరావు దాడులు నిర్వహించారు. 33 క్వింటాళ్ల 35 కేజీల పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకుని ఎన్‌ఫోర్స్‌మెంట్ డిటిలు శివలింగం, అలివేలుమంగమ్మ జూనియర్ అసిస్టెంట్ బ్రహ్మయిలకు అప్పగించారు. పట్టుకున్న బియ్యాన్ని పంచనామా నిర్వహించి మానవపాడు

పట్టుకున్న పిడిఎస్ బియ్యాన్ని సీజ్ చేస్తున్న అధికారులు

సివిల్ సప్లైగోదాంకు తరలించినట్లు తెలిపారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డిటి అలివేలు మంగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బూత్ కమిటీలను బలోపేతం చేయాలి

-బీఎస్పీ జడ్చర్ల నియోజకవర్గ ఇంఛార్జ్ ఎడ్ల బాలవర్ధన్‌గౌడ్

మాట్లాడుతున్న నియోజకవర్గ ఇంఛార్జ్ ఎడ్ల బాలవర్ధన్‌గౌడ్

జడ్చర్ల,ఆగస్టు 5 ప్రభాతవార్త : నియోజకవర్గ వ్యాప్తంగా బూత్ కమిటీలను బలోపేతం చేయాలని బహుజన సమాజ్ పార్టీ జడ్చర్ల నియోజకవర్గ ఇంఛార్జి ఎడ్ల బాలవర్ధన్‌గౌడ్ పిలుపునిచ్చారు. పట్టణంలోని రిట్రో హోటల్లో శుక్రవారం ముఖ్య నాయకులు, కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేశారు. క్యాడర్ క్యాంపులు, ప్రజల్లోకి పార్టీని తీసుకోవాలని సభ్యత్వాలను నమోదు తదితరాంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. కార్యక్రమంలో జడ్చర్ల నియోజకవర్గం అధ్యక్షులు లీడర్ శ్రీను, ఉపాధ్యక్షులు శివకుమార్ యాదవ్, జడ్చర్ల టౌన్ కమిటి ఉపాధ్యక్షులు రామచందర్, వెంకటస్వామి, శ్రీకాంత్, అగ్గిరాముడు, తప్పెట విజయకుమార్, రాజాపూర్ మండల అధ్యక్షులు కాకరజాల యాదగిరి, ఊరుకొండ మండల నాయకులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం కింద సమాచారం కోసం దరఖాస్తు

రాజాపూర్,ఆగస్టు 5 ప్రభాత వార్త: రాజాపూర్ మండల కేంద్ర ంలోని ఎంపి డిఓ కార్యా లయం, అగ్రికల్చర్ కార్యాల యంలో సమాచారం కోసం దరఖా స్తును సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం ఆఫీసర్ లకు ఇవ్వడం జరి గింది. కార్య క్రమంలో రాజాపూర్ మండల బిజెపి అధ్యక్షుడు కావలి రామ కృష్ణ, జిల్లా నాయకులుపల్లె శేఖర్,ఓబిసి ఉపాధ్యక్షుడు రాచమల్ల యాదయ్య, బాలు, అరుణ్, సంతోష్, నరేష్ పాల్గొన్నారు.

ఉప్పేరు పిహెచ్‌సిని సందర్శించిన డిఎంహెచ్‌ఓ

ధరూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త: మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డాక్టర్ సిద్దప్ప శుక్రవారం సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మెడికల్ ఆఫీ సర్లకు, ఆరోగ్య సిబ్బందికి, సూపర్‌వైజర్లకు ప్రోగ్రామ్ అంశాలపై అవగాహన కల్పించారు.ఆయన మాట్లాడుతూ.. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ మధ్య వర్షపాతం ఎక్కు వగా ఉండడంతో గ్రామాల్లో డెంగ్యూ, మలేరియా జ్వరాలు ప్రభలే అవకా శాలు ఉన్నాయని, ఎప్పటికప్పుడు నీటిని మార్చుకోవాలన్నారు. జిల్లా కోఆర్డి నేటర్ శ్యాంసుందర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో 30 సంవత్సరాలు పైబడిన వారందరికీ బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించాలని ఒక రోజు ముందే తమ పరిధిలోని అందరిని క్యాంప్ ఏర్పాటు చేసేందుకు గ్రామ ప్రజా ప్రతినిధులు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక కేంద్రం మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ రాముడు, డాక్టర్ ఎంజల్, ఎంపిహెచ్ ఈఓ రవీందర్, హెల్త్ సూపర్‌వైజర్లు, అన్ని సబ్‌సెంటర్ల ఎఎన్ఎంలు, ఆయా గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీఓకు వినతి

ఆర్డీఓకు వినతి పత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కల్వకుర్తి, ఆగస్టు 5, ప్రభాతవార్త: పెరుగుతున్న నిత్యావసర ధరల పెంపును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డిల సమక్షంలో పలువురు నాయకులతో కలిసి ఆర్డీఓ రాజేష్‌కుమార్‌కు వినతి పత్రం అందిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర ధరలను రోజు రోజుకు పెంచుతూ సామాన్య ప్రజల నడ్డి విరు స్తుందన్నారు. పెంచిన నిత్యావసర ధరలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించి సామాన్య ప్రజలకు ఊరట కల్పించాలన్నారు. కార్యక్రమంలో కల్వ కుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్‌గౌడ్, తర్నికల్ సర్పంచ్ పాండు,ఎస్సీ సెల్ అధ్యక్షులు శేఖర్, మార్చాలకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, వంశీ, మాలిక్, బండి సుదర్శన్, అనిల్, కల్వకుర్తి నాయకులు గోపాల్, ఆరిఫ్ తదితరులు ఉన్నారు.

ఎర్రవల్లి చౌరస్తాను కొత్త మండలంగా ప్రకటించాలి

ఇటిక్యాల, ఆగస్టు 5, ప్రభాతవార్త: ఎర్రవల్లి చౌరస్తా మేజర్ గ్రామ పంచా యితీ జాతీయ రహదారికి అటువైపు ఇటువైపు దినదినాభివృద్ధి చెందుతూ ఉండగా సమీపంలో బీచుపల్లి పుణ్యక్షేత్రం, నిజాం కొండ, కృష్ణానది వంటి ప్రాంతాలు ఉన్నాయి. అలాగేమండలానికి కావల్సిన అన్ని అర్హతలు ఉన్నా యని, వెంటనే ఎర్రవల్లి చౌరస్తా గ్రామ పంచాయితీని కొత్త మండలంగా ప్రకటించాలని ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి, సర్పంచ్‌లు రవీందర్‌రెడ్డి, షేక్‌పల్లి గ్రామ ప్రజలు రిలే నిరాహారదీక్షలో డిమాండ్ చేశారు. పది రోజుల క్రితం తెలంగాన ప్రభుత్వం 14 మండలాల ఏర్పాటుకు నిర్ణయించగా అందులో ఎర్రవల్లి చౌరస్తా పేరు లేకపోవడంతో ఎలాగైనా పోరాడి సాధించుకునేందుకు మండల సాధన కమిటి నాయకులు, 14 గ్రామాల ప్రజల అభిప్రాయాలతో రిలే నిరాహార దీక్షకు పూనుకున్నారన్నారు.ఇందులో భాగంగా శుక్రవారం 8వ రోజు రిలే నిరాహార దీక్షకు షేక్‌పల్లి గ్రామానికి చెందిన ఎంపిపి స్నేహ శ్రీధం రెడ్డి, సర్పంచ్ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గ్రామస్థులు డప్పు, వాయిద్యాలతో ర్యాలీగా వచ్చి రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు. వీరికి మండల సాధన కమిటి నాయకులు రాగన్న, సర్పంచ్ రవి స్వాగతం పలికారు. అదేవిదంగా గద్వాల జిల్లా కేంద్రానికి చెందిన వైఎస్ఆర్ పార్టీ జిల్లా ప్రతినిధి ఆతిక్‌ఉర్ రహెమాన్ ఎర్రవల్లిలో చేపట్టిన రిలే దీక్షలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా అలంపూర్ మార్కెట్ యార్డు చైర్మన్ రాందేవ్‌రెడ్డి, ఢిల్లీ నిరాహార దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ.. గ్రామ పంచాయితీని కొత్త మండ లంలో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి కావల్సిన అన్ని విధాలా వనరులు, అర్హతలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మండలాన్ని ప్రక టించాలని వారు డిమాండ్ చేశారు. సాయంత్రం ఐగు గంటల వరకు నాయ కులు రాగన్న, రాములు, గుమ

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

అడ్డాకుల, అగస్టు 5, ప్రభాతవార్త: మండల పరిదిలోని కాటవరం గ్రామానికి చెందిన టీఆర్ఎస్ కార్యకర్త పి.రాజు అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందారు. శుక్రవారం దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, జడ్‌పిటిసి రాజశేఖర్ రెడ్డిలు రాజు భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళుల ర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఎమ్మెల్యే రాజు కుటుంబానికి 15వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, వివిద గ్రామాల సర్పంచులు,నాయకులు పాల్గొన్నారు.

ఆలయ ధర్మకర్తలతో చైర్మన్ సమావేశం

ఉండవెల్లి, ఆగస్టు 5, ప్రభాతవార్త: శ్రీ జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర ఆలయ భక్తుల కోసం నిర్మించిన వసతీ గృహం గదులను ఈ నెల 12న ప్రారంబి స్తున్నట్లు ఆలయ చైర్మన్ బెక్కం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ధర్మకర్తల మండలి సమావేశాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బాధ్యత తీసుకోవాలని కోరారు. 12న వాస్తు పూజ, లక్ష్మి గణపతి వాస్తు హోమం, వసతి గదుల ప్రారంభో త్సవాలు ఉంటాయన్నారు. భోజనాలు, ప్రముఖుల ఆహ్వానాలు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం వసతిగదుల దగ్గరకు వెళ్లి పనులను సమీక్షించి పలు సూచనలు చేశారు.

18న రఫీ ఉద్దీన్ షా ఖాద్రి ఉర్సు ఉత్సవాలు

మహబూబ్‌నగర్ టౌన్,ఆగస్టు5 ప్రభాతవార్త: ఈ నెల 18న జిల్లా కేంద్రం లోని రామయ్యబౌలిలోని హజ్రత్‌షేక్‌రఫీఉద్దీన్‌షాఖాద్రి ఉర్సు వేడుకలను నిర్వహించనున్నట్లు ముతావలి షేక్ సైఫోద్దీన్ ఖాద్రి తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జామియా మసీదులో ఉర్సు వేడుకల పోస్టర్లను మౌలానా సగీర్‌అహ్మద్ ఆవిష్కరించారు. 18న రాత్రి 7గంటలకు గందోస్తవ వేడుకలు ంటాయని, ధార్మిక వేత్తలు పాల్గొని సందేశాలు ఇస్తారని తెలిపారు. కార్యక్ర మంలో అబ్దుల్ జకీ, రహామాన్ రీగల్, వారిస్‌పాషాఖాద్రి, ఖతాల్‌హుసేనీ, మజీద్ పాల్గొన్నారు.

పాలకుల విధానాలతో.. పాట పలుచన

తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్

మహబూబ్‌నగర్ టౌన్,ఆగస్టు5 ప్రభాతవార్త: కళారంగంపై పాలకుల చిన్న చూపువల్లనే పాట పలుచ బడి పోతుందని తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే.శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయంలో జరిగిన ఆ సంఘం నిర్మాణ జనరల్ కౌన్సిల్ సమావేశంలోఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.యక్షగానం, బుర్రకథ, పల్లెసుద్దులు, ఒగ్గుకథ, చెక్కబజన,జానపదాలు, గంగిరెద్దులాట వంటి ప్రజా కళలు అంతరించి పోవడం వల్ల వాటిపై ఆధారపడ్డ కళాకారులు దుర్భర జీవితాలు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాకళలను, కళాకారులను ఆదుకోవాలని,పెన్షన్ సదుపా యంతో పాటుబడ్జెట్ లో ప్రత్యేక నిధులు కెటాయించాలని డిమాండ్ చేశా రు. సమావేశం అనంతరం తెలంగాణ ప్రజానాట్యమండలి మహబూబ నగర్ జిల్లా అధ్యక్షులుగా బాలనర్సయ్యగౌడ్,కార్యదర్శిగా సంతోష్, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులుగా వెంకటేష్, కార్యదర్శిగా విజేయుడు, వనపర్తి జిల్లాఅధ్యక్ష కార్యదర్శులుగా గోపాల్, ఎర్రన్నలను ఎన్నుకున్నారు. సమా వేశంలో నాయకులు సురేష్, శ్రీనివాస్,ఈదన్న, చందు, శేఖర్, నర్సింహ్మ, సలేశ్వరం, రాజు, సునీల్ పాల్గొన్నారు.

యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలు పరిస్కరించాలి

మహబూబ్‌నగర్ టౌన్,ఆగస్టు5 ప్రభాతవార్త: పాలమూరు యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలు పరిస్కరించాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శుక్రవారం పీయూ రిజిస్ట్రార్ గిరిజ మంగతాయర్‌కు ఆ సంఘం నాయకులు వినతి పత్రం ఇచ్చారు. హాస్టల్‌లో వైఫైసదుపాయం కల్పించాలని, ఉచిత మెస్ సదుపాయం ఇవ్వాలని, మెస్ బిల్లులు 3వేల రూపాయలకు పెంచా లని, యూనివర్సిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కెటాయించాలని, ప్రతి నెలా ఫెలోసిప్ ఇవ్వాలని, విద్యార్థులకు ఆరోగ్యభీమా వసతి ఉచితంగా కల్పించా లని కోరారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో పీడీఎస్‌యూయూనివర్సిటీ నాయకులు శివరాజు, వెంకటేష్, పవన్, సిద్ధార్ద్,శివ, శ్రీను పాల్గొన్నారు.

వైభవంగా వరలక్ష్మివ్రత మహోత్సవం

పెబ్బేరు,ఆగష్టు 5 ప్రభాతవార్త: శ్రావణ శుద్ధ అష్టమి రెండవ శుక్రవారం పురస్కరించుకొని పెబ్బేరు పట్టణంలో శ్రీషిరిడి ఆలయంలో షిరిడి సాయి సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో అర్చకులు నవీన్‌కుమార్ ఆచార్యులు సామూహిక వరలక్ష్మి వ్రతం ఘనంగా నిర్వహించారు.ఆలయంలో గణపతి గౌరీ పూజ సహితంగా అమ్మవారికి సహస్ర కుంకుమార్చన కార్యక్రమం మహిళలచే సామూహిక వరలక్ష్మివ్రతం అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించారు .ఆడపడుచులు కంకణ దారణ మహామంగళ నీరాజనం, తీర్థ ప్రసాదాల వితరణ అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు . కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్, వైస్ చైర్మెన్ కర్రె స్వామి, వేమారెడ్డి, కౌన్సిలర్లు మేకల సుమతి ఎల్లయ్య, సార్వతి, చిన్నఎల్లారెడ్డి, కిషోర్, హన్మంతు రెడ్డి, దరూర్ శ్రీనివాసులు, మేకల ఎల్లయ్య, ఎల్లయ్య, ఎ.శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

అభివృద్ధి వివరాలు తెల్పాలంటూ ఆర్‌టిఐ కింద దరఖాస్తు

ధరూరు, ఆగస్టు5, ప్రభాతవార్త: ధరూరు గ్రామ పంచాయతీకి సంబంధించి ఇప్పటి వరకు అభివృద్ధి వివరాలను తెలియజేయాల్సిందిగా మండల బిజెపి నాయకులు శుక్రవారం పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు అందజేశారు. బీజేపీ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ఆదేశాల మేరకు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు సమర్పించినట్లు వారు తెలిపారు. 2014 నుండి 2022 వరకు ఖర్చు పెట్టిన నిధులు, అభివృద్ధికి సంబంధించి సమాచారం కోరినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కురువ కిష్టన్న, ఉపసర్పంచ్‌రామిరెడ్డి,సవారన్న,లక్ష్మన్న,మాజీజడ్పిటిసి కర్రెన్న పాల్గొన్నారు.

12వ రోజు కొనసాగిన వీఆర్‌పల సమ్మె

పాన్‌గల్,ఆగష్టు 5 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలని డిమండ్ చేస్తూ వీఆర్‌ఏ లు చేపడుతున్న నిరవధిక సమ్మె శుక్రవారం 12వ రోజు పాన్‌గల్ మండల కేంద్రంలో కొన సాగింది . తహసిల్దారన కార్యాలయం ముందు చేపడుతున్న సమ్మెకు దీక్షలో వనపర్తి జిల్లా కేవీపీఎస్ అధ్యక్షుడు భగత్ మద్దతు ప్రకటించి మాట్లాడారు న్యాయమైన వీఆర్‌ఏ ల డిమాండ్ లను ప్రభుత్వం పరిష్కరించకపోవడం సబబు కాదన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిండు అసెంబ్లీలో ఇచ్చిన మాట లను అమలు చేయాలని వీఆర్‌ఏ లు కోరడం తప్ప అని ప్రశ్నించారు. గ్రామాలలో వెట్టిచాకిరి చేస్తున్న వీఆర్‌ఏ ల సమస్యలను పరిష్కరించకపోవడం దురదృష్టకరం అని అన్నారు . సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు సమ్మె కొనసాగించాలని రాజకీయ కుల ప్రజా సంఘాలు వీఆర్‌ఏ లకు మద్దతు గా నిలుస్తాయని తెలిపారు . అంతకు ముందు వీఆర్‌ఏ ల సంఘం అధ్యక్షుడు సురేష్ మాట్లాడుతూ న్యాయమైన డిమాం డ్‌లతో 12 రోజులుగా సమ్మె చేపడుతుంటే ప్రభుత్వం స్పందించకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు . కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల వీఆర్‌ఏ లు పాల్గొన్నారు.

చిన్నమందడిలో ఉద్యావన కళాశాల శాస్త్రవేత్తల బృందం పర్యటన

పెద్దమందడి,ఆగష్టు5 ప్రభాతవార్త: అధిక వర్షపాతం వల్ల కూర గాయల పంటల్లో సోకే వేరుకుళ్లు తెగుళ్లపై మోజర్ల ఉద్యావన కళా శాల శాస్త్రవేత్తల బృందం చిన్నమందడి రైతులకు అవగాహన కల్పిం చారు. శుక్రవారం కళాశాలకు చెందిన పలువురు శాస్త్రవేత్తలు చిన్న మందడిలో రైతులు సాగు చేసిన కూరగాయల తోటలను పరిశీ లించారు . ఈ సందర్భంగా అధిక వర్షపాతం వల్ల రైతులు సాగు చేసిన వివిధ కూరగాయల తోటలల్లో నిలిచిన నీరును తొలగి ంచేందుకు చిన్నచిన్న కాలువలను ఏర్పాటు చేసుకోవాలని దీనివల్ల మొక్కల వేర్లు కుళ్లిపోకుండా ఉంటాయని చీడ పీడలను తట్టుకునే రకాలైన కూరగాయలను వర్షాకాలంలో ఎంపిక చేసుకోవాలని అసో సియేట్ ప్రొఫెసర్ డా.పి.సైదయ్య రైతులకు సూచించారు . లద్దె పురుగులు,రసం పీల్చే పురుగులు అధికంగా వచ్చే అవకాశం ఉందని అంతర్వాహిక మందులతో పాటు వేప నూనె కలిపి పిచికారి చేయా లని అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.శానవాజ్ సూచించారు . వేరు తెగులు నివారణకు ట్రికోడర్మ విరిడి, సుడోమోనస్ ను పాదులలో పోసుకో వాలని మరో శాస్త్రవేత్త నాగరాజు సూచించారు . రైతు మాసన్న

కూరగాయల తోటలకు వచ్చే చీడపీడలపై రైతులకు అవగాహన కల్పిస్తున్న మోజర్ల ఉద్యానవన శాస్త్రవేత్తల బృందం

సాగు చేసిన కూరగాయల క్షేత్రంలో ఉద్యానవన కళాశాల నుంచి పంపిణీ చేసిన నారుతో పండించిన టొమాటో దిగుబడిని వారు పరిశీలించారు. వంగ, మిర్చి, బీర, కాకరకాయ పంటల చీడపీడలపై రైతులకు అవగామన కల్పించారు . కార్యక్రమంలో సుగంధ పంటల విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.విద్య పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన మున్సిపల్ వైస్ ఛైర్మన్

వనపర్తి టౌన్,ఆగష్టు 5 ప్రభాతవార్త: వనపర్తి పట్టణం రాజీవ్ చౌరస్తాలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ . ఈ సందర్భంగా రోడ్డు విస్తరణలో భాగంగా ఇండ్లు కోల్పోయిన వారితో మాట్లాడుతూ వన పర్తి పట్టణ అభివృద్ధికి నిరంతరం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సిం గిరెడ్డి నిరంజన్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని ఇందులో భాగంగా వనపర్తి జిల్లాను తెలంగాణ రాష్ట్రంలో ఐకాన్ గా తీర్చిది ద్దుటకు ఆయన కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. వనపర్తి మెడికల్, నర్సింగ్, ఇంజనీరింగ్ కళాశాలల మంజూరు చేయడం కోసం ఆయ న కృషి చేశారని వీటి దృశ్య పట్టణ విస్తరణం పెరిగే అవకాశం ఉన్నందున రోడ్డు విస్తరణ తప్పనిసరి అని పట్టణ ప్రజలు అందరు రోడ్డు విస్తరణ పనులల్లో భాగస్వాములై అందరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పట్టణ నడిబొడ్డు రాజీవ్ చౌరస్తాలో ఇండ్లు కోల్పో యిన బాధితులకు మంత్రి అన్ని విదాల ఆదుకుంటాడని బాదితులకు నచ్చజెప్పారు.జరుగుతున్న పనులను పరిశీలించి త్వరితగతిన విస్తరణ పనులు పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశిం చారు. మరో వారం రోజుల్లో రాజీవ్ చౌక్ నుండి హైదరాబాద్ రోడ్డు జమ్మిచెట్టు వరకు రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేసి తొందరలో

రోడ్డు విస్తరణ లో ఇండ్లు కోల్పోయిన బాధితులతో మాట్లాడుతున్న దృశ్యం

నూతన రోడ్డు ఏర్పాటు పనులు ప్రారంభం అయ్యే విధంగా మంత్రి ఇప్పటికే అధికారులకు, సంబంధిత కాంట్రాక్టర్లలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అనంతరం పట్టణ అభివృద్ధి కృషి చేస్తున్న మంత్రికి వనపర్తి పట్టణ ప్రజల తరుపున మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు.

దళితులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

- ఎమ్మెల్యే గువ్వల బాలరాజును వ్యక్తిగతంగా దూషిస్తే సహించం: టిఆర్ఎస్ నాయకులు

లింగాల,ఆగస్టు 5 ప్రభాతవార్త: కాంగ్రెస్ నాయకులు దళితులపై దాడులు చేయడం తగదని, అచ్చంపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజును దూషిస్తే సహించేది లేదని మాజీ జడ్పీటిసి, టిఆర్ఎస్ జిల్లా నాయకులు మాకం తిరుపతయ్య అన్నారు. గురు వారం రాత్రి జీలుగుపల్లి గ్రామంలో దళితులపై దాడికి పాల్పడిన కాంగ్రెస్ వర్గీయులను చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం లింగాల అంబేద్కర్ విగ్రహం దగ్గర టిఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన రైతు రచ్చబండలో డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది అదే గ్రామానికి చెందిన దళితులు, మహిళలపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వంపై విమర్శలు, ఆరోపణలు సహజమని కాని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షులు డా. వంశీకృష్ణ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై అనుచితమైన వ్యాఖ్యలు, అనవస రమైన విమర్శలు, ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేస్తూ వ్యక్తిగ తంగా పరుష పదజాలంతో దూషించడం ఎంతవరకు సమంజ సమ ని అన్నారు. గురువారం రాత్రి జీలుగుపల్లి రచ్చబండలో మాజీ ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ను విమర్శిస్తున్న సమయంలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు ప్రశ్నించడంలో తప్పేముందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దాడులకు

మాట్లాడుతున్న టిఆర్ఎస్ జిల్లా నాయకులు మాకం తిరుపతయ్య

పాల్పడే తమ నైజాన్ని ఇంకా మర్చిపోలేదని విమర్శించారు. ప్రజల మధ్య కలహాలు సృష్టి ంచి లబ్ది పొందాలనుకోవడం తగదన్నారు. రాజకీయాలలో విమర్శలు, ప్రతి విమర్శలు సహజమని అంతేకాని ప్రశ్నించే వారిపై దాడులకు పాల్పడడం తగదన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజుపై పరుష పదజాలంతో దూషిస్తే సహి ంచేది లేదని తగిన విధంగా జవాబు చెప్పాల్సి ఉంటుందని అన్నా రు. దీనికి సంబంధించి టిఆర్ఎస్ పార్టీకి చెందిన వారిపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని పోలీసులను డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కెటి తిరుపతయ్య, సర్పంచ్‌కోనేటి తిరుపతయ్య, శ్రీనివాస్‌యాదవ్, మల్లేష్, బంగార య్య,అశోక్‌రెడ్డి, వివిధగ్రామాలసర్పంచ్‌లు,నాయకులు పాల్గొన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై కాంగ్రెస్ పార్టీ నిరసన

-నిరసనలో పాల్గొన్న రాజాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

రాజాపూర్,ఆగస్టు 5 ప్రభాతవార్త: కేంద్రంలో గల బిజెపి ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం మన దేశంలో, రాష్ట్రంలో సామాన్య ప్రజల జీవన విధానాలు ఆగమ్యగోచరంగా ఉన్నాయని ఇందుకు ఏఐసిసి, టిపిసిసి పిలుపు మేరకు జడ్చర్లలో మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ ఆధ్వర్యంలో డీజిల్, పెట్రోల్, నిత్యావసర వస్తువుల ధరలపై నిర్వహించిన నిరసనకార్యక్రమంలో రాజాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల ఐదేవేళ్లు నోట్లోకి వెళ్లడానికి చాలా కష్టంగా ఉందని ప్రస్తుత పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తే మొదటగా పేద ప్రజల గురించి ఒక విప్లవాత్మకమైన నిర్ణయాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందన్నారు. కార్యక్రమంలో భాగంగా ముదిరెడ్డిపల్లి గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కోస్గి వెంకటయ్య సొంత నివాసంలో ఎర్రశేఖర్ మర్యాదపూర్వంగా కలిసి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, బాలానగర్ మండలం తిరుపతి , జీవన్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, ప్రస్తుతం ఉన్న నాయకులు పి. లింగం, జె. వెంకట్‌నాయక్, దార నాగరాజు, కోస్గి మల్లేష్, రమేష్, బిబి నగర్, ఎ. మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

అంబరామలింగేశ్వరస్వామి దేవాలయంలో హుండీ చోరీ

ఆలయంలో పరిశీలిస్తున్న సీఐ రామకృష్ణ

వెల్దండ,ఆగస్టు 5, ప్రభాతవార్త: దక్షిణకాశీగా ప్రసిద్ధిగాంచిన గుండా ల అంబరామలింగేశ్వరస్వామి దేవాలయంలో గురువారం అర్ధరాత్రి దొంగలో దేవాలయంలోకి చొరబడి దేవాదాయ శాఖ ద్వారా సీల్ చేసిన 3 హుండీలను దొంగలించి సమీపంలోని కేఎల్ఐ కాల్వ వద్ద లాకర్‌తో ఒక హుండీ, మాములు తాళాలతో ఉన్న మరో 2 హుం డీలను దొంగలు తెరిచి భక్తులు సమర్పించిన కానుకలను అపహరిం చుకొని వెళ్లి హుండీలను అక్కడే వదిలేశారు. శుక్రవారం దేవాలయ పూజల నిమిత్తం వెళ్లిన ఆలయ అర్చకులు హుండీలు లేకపోవడంతో పోలీసులకు సమాచారమందించారు. దేవాలయ సమీపంలో వెతక గా కేఎల్ఐ కాల్వ వద్ద పడి ఉండటాన్ని గమనించారు. సంఘటన స్థలాన్ని సీఐ రామకృష్ణ, ఎస్ఐ నర్సింహ్మలు పరిశీలించి క్లూస్ం టీంతో వేలిముద్రలను సేకరించారు. నెల వ్యవధిలోపే కొట్ర, బర్కత్ పల్లి, గుండాల గ్రామాల్లోని దేవాలయాల్లో హుండీలు చోరీలకు గుర య్యాయి. చోరీలకు గురైన హుండీల దొంగల ఆచూకీ ఇప్పటికి తెలి యరాలేదు. వరుసగా దేవాలయాల్లో దొంగతనాలకు పాల్పడుతున్న వారిని త్వరలోనే పట్టుకోవాలని భక్తులు, ప్రజలు పేర్కొంటున్నారు.

లాకర్ల వద్ద వివరాలు సేకరిస్తున్న క్లూస్ టీం సభ్యులు

విఆర్ఎల సమస్యలు పరిష్కరించాలని ఆర్డీఓకు వినతి

చిన్నచింతకుంట,ఆగస్టు 5 ప్రభాతవార్త: మండల తహసిల్దార్ కార్యాలయం ముందు 12వ రోజు నిరవధిక సమ్మె చేస్తున్న విఆర్ ఎలు తమ సమస్యలు పరిష్కరించాలని, అసెంబ్లీలో ప్రకటించిన పేస్కేల్ జిఓ అమలు చేయాలని, అలాగే అర్హత కలిగిన విఆర్ఎలకు ప్రమోషన్లు ఇవ్వాలని, 55 సంవత్సరాలు పైబడిన వారికి తమ వారసులకు ఉద్యోగం ఇవ్వాలని విఆర్ఎలకు సీఎం కెసిఆర్ అసెంబ్లీలో 9 సెప్టెంబర్ 2020 నాడు ప్రకటించిన పేస్కేల్‌కు సంబంధించిన జిఓను వెంటనే విడుదల చేయాలని విఆర్ఎలు చనిపోతే వచ్చే రూ. 10 వేలు దహన సంస్కారాల బిల్లును అన్ని ఎస్‌టిఓలో అమలు చేసి విఆర్ఎలకు ఇవ్వాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మహబూబ్‌నగర్ ఆర్డీఓ అనిల్‌కుమార్, తహసిల్దార్ సువర్ణరాజులకు అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు రాములు, దేశన్న, రాజు, భీమన్న, కురుమూర్తి, శ్యామ్, భారతమ్మ, కుర్మమ్మ, కృష్ణమ్మ, కొండన్న, మైబస్సేన్, వెంకటన్న పాల్గొన్నారు.

ఏటీఎం చోరీ ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఇంఛార్జ్ ఎస్పీ

చోరీకి గురైన ఏటీఎంను పరిశీలిస్తున్న ఎస్పీ

వనపర్తి క్రైం,ఆగష్టు 5 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా కేంద్రంలోని రామాలయం గుడి దగ్గర గురువారం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఏటీఎం చోరీకి గురై రూ15లక్షలు అపహరణ జరిగిన విషయం విధితమే. ఏటీఎం దొంగతనం జరిగిన స్థలాన్ని శుక్రవారం ఇన్చార్జ్ ఎస్పీ స్వయంగా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. అన్ని కోణాల్లో ఏటీఎం చోరీ కేసును దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు. అదేవిధంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు మరిం త వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఏటీఎం సమీపంలో సీసీ కెమరాలను చుట్టు ప్రక్కల పరిస్థితులను ఆయన సిబ్బందితో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. ఆధారాల ఆధారంగా కేసును త్వరితగతిన చేధిస్తామని తెలిపారు. ఆయన వెంట డీఎస్పీ ఆనంద్ రెడ్డి, సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ యుగంధర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడపరాదు

- సాయుద దళ డిఎస్పీ ఇమ్మానియేల్

గద్వాల క్రైం, ఆగస్టు 5, ప్రభాతవార్త: మద్యం తాగి వాహనాలు నడపరాదని.. ఎక్కువ శాతం ప్రమాదాలు మద్యం సేవించి మత్తులో వాహనం నడపడంవల్ల జరిగినవేనని సాయుధ దళ డిఎస్పీ ఇమ్మానియేల్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ శిక్షణ కేంద్రంలో మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ 25 మందికి ఎస్సై విజయభాస్కర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు కారణం నిబంధనలు అతిక్రమించడం, మద్యం తాగి వాహనాలు నడపడమేనన్నారు. ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు నిబంధనలు గుర్తుం చుకుని వాహనాన్ని నడపాలని, సురక్షితంగా ఇంటికి చేరాలన్నారు. ఎల్లప్పుడు తమ వెంట డ్రైవింగ్ లైసెన్స్, వాహణానికి సంబంధించిన పత్రాలు కలిగి ఉండాలన్నారు. త్రిబుల్ రైడింగ్, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ లోడ్ ప్యాసింజర్, రాంగ్ రూట్ వంటి వాటిపై గతంలో తీసిన వీడియోలను చూయించి వారికి అవగాహన కలిపసంచారు. ఇకపై తాము ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాన్ని నడపమని అవగాహన సదస్సులో వాహణదారులు అంగీకరించారు. అనంతరం మద్యం వాహనదారులకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు శివకుమార్, రమేష్, గోపాల్, బలరామ్ పాల్గొన్నారు.

వరద ఉధృతికి తెగిన అచ్చన్న కాలువ..

● కోతకు గురైన రైతుల పొలాలు

పెద్దమందడి,ఆగష్టు5 ప్రభాతవార్త: మండల పరిధిలోని మనిగిళ్ల వెంకన్న చెరువుకు సాగునీరు అందించే అచ్చన్న కాలువ ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు వస్తున్న వరదనీటిని తట్టుకోలేక శుక్రవారం తెల్లవారుజామున తెగిపోయింది . కాలువలో పెద్ద ఎత్తున జమ్ము పేరుకొనిపోవడం తో నీరు రాకకు ఇబ్బంది ఏర్పడింది. పెద్దఎత్తున వస్తున్న వరద తాకిడికి నీరు మలుచుకొని కోతకు గురైంది. కాలువ తెగిపోవడంతో వరదనీరు రైతుల పొలాలగుండా పారడంతో పొలాలు కోతకు గురైయ్యాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న వనపర్తి ఐడీఈఈ మధుసూధన్ రావు, డీఇ మోహన్ కాలువ దగ్గరకు వెళ్లి పరిశీలించారు . మట్టి సంచులను నింపి తాత్కాలికంగా మరమ్మ తు చేపట్టినప్పటికి కాలువ నిలువలేదు శనివారం పూర్తి స్థాయిలో మరమ్మత్తు చేపడుతామని ఈఈ మధుసూధన్ రావు తెలిపారు . ఈఈ వెంట ఏఈ రామ్మోహన్, వర్క్ ఇన్స్పెక్టర్ మహి మూద్, మనిగిళ్ల ఎంపీటీసీ భర్త శేఖర్ గౌడ్, రైతులు ఉన్నారు .

విఆర్ఎల నిరసన దీక్షకు మద్దతు

మహ్మదాబాద్,ఆగస్టు 5 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముం దు విఆర్ఎల నిరవధిక దీక్షకు మద్దతు తెలిపిన అంబేద్కర్ సంఘాలు, మాలల ఐక్యవేదిక, ఇతర బహుజన సంఘాలు మద్దతు తెలిపిన వారిలో ఉన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కెసిఆర్ 9.9.2020న అసెంబ్లీ సాక్షిగా విఆర్ఎలకు ఇచ్చిన హామీలు పేస్కేల్ వెంటనే అమలు చేయాలని, విఆర్ఎలకు వెంటనే పదోన్నతులు ఇవ్వాలని, 50 సంవత్సరాల పైబడిన విఆర్ఎల వారసులకు ఉద్యోగం ఇస్తూ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలన్నారు. కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాములు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పగిడాల బోరుకృష్ణయ్య, జాతీయ మాలల ఐక్యవేదిక ఉమ్మడి మండల అధ్యక్షుడు పత్తి గోపాల్, మ్యాదరి కృష్ణయ్య, చిట్యాల ఎల్లయ్య, గాదిర